www.prajapaksham.in
# ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
శుక్రవారం | 22 | ఆగస్టు | 2025
పేజీలు : 8

## ప్రజాపక్షం వరుస కథనాలతో
## గొల్లపూడి పంచాయతీ కార్యదర్శి విధుల నుంచి తొలగింపు


గొల్లపూడి గ్రామపంచాయతీలో మూడు లక్షల దుర్వినియోగం

-తర్వాత కొంత జమ?
-విచారణకే పరిమితమైన అధికారులు
-ఆలస్యంగా వెలుగులోకి



### ప్రత్యేక అధికారికి షోకాస్ నోటీసులు

**ప్రజాపక్షం/వైరా:** వైరా మండలం గొల్లపూడి గ్రామపంచాయతీ కార్యదర్శి సునీతా పంచాయతీ నిధులు దుర్వినియోగం చేయడం నిర్ధారించిన జిల్లా కలెక్టర్ పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేశారు. అదేవిధంగా గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆర్‌డబ్ల్యూఎస్ అధికారి కృష్ణచైతన్యకు షోకాస్ నోటీసులు జారీ చేశారు. ప్రజాపక్షం దినపత్రికలో గొల్లపూడి గ్రామపంచాయతీలో రూ.6.66లక్షలు పైగా

మిగతా 2లో..

# ఉగ్ర గోదారి..!

### భద్రాచలం వద్ద కొనసాగుతున్న రెండో ప్రమాద హెచ్చరిక






- 51.09 అడుగుల వద్ద నిలకడగా మారిన వరద
- నీటమునిగిన లోతట్టు ప్రాంతాలు, రహదారులు
- వరద పరిస్థితులను ఎదుర్కొనేందుకు అధికారులు సిద్ధం
- వరద పరిస్థితులపై ఆరా తీసిన మంత్రులు

**ప్రజాపక్షం/భద్రాచలం :** గోదావరి వరి ఉగ్రరూపం దాల్చింది. భద్రాచలం వద్ద రెండో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. గురువారం రాత్రి కడపటి వార్తలు అందే సమయానికి 51.09 అడుగుల చేరుకుని నిలకడగా మారింది. గత వారం రోజులుగా గోదావరి పరివాహక ప్రాంతంలో కురిసిన భారీ వర్షాలకు గోదావరికి వరద తాకిడి పెరిగింది. గోదావరిపై ఉన్న ప్రాజెక్టులు నీటితో నిండుకోవడంతో గేట్లు ఎత్తి ఆ నీటిని దిగువకు విడుదల చేశారు. దీంతో పాటు ఉపనదులైన ఇంద్రావతి, ప్రాణహిత నదులు, తాలిపేరు ప్రాజెక్టు వరద నీరు గోదావరిలోనే కలవడంతో వరద మరింతగా పెరుగుతూ వచ్చింది. ప్రస్తుతం

మిగతా 2లో..

## ప్రజాపక్షం కథనాలపై కలెక్టర్ ఆరా..!

### ఇండ్ల మధ్య రైస్‌మిల్..!


7లో

**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్‌క్రాస్‌రోడ్‌లో గల ఓ రైస్ మిల్‌తో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇండ్ల మధ్యలోనే రైస్‌మిల్ ఉండటంతో అందులో నుంచి వచ్చే ధాన్యం పొట్టు, దుమ్ము ధూళి, శబ్ద కాలుష్యం వారి ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. రైస్ మిల్లులో యంత్రాల శబ్దాలతో ప్రజలు నిద్రలేమితో పాటు ఒత్తిడితో బాధపడుతున్నారు. అందులో నుండి వెలువడే వ్యర్థ పదార్థాలు పరిసర ప్రాంతాల్లో పేరుకుపోయి దోమలు, ఈగలకు ఆవాసంగా మారుతున్నాయి. అలాగే వ్యర్థ పదార్థాలు భూమిలోకి ఇంకిపోయి భూగర్భ జలాలను కలుషితం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో పలు అనారోగ్య సమస్యల భారిన పడుతున్నారు.

- ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్న కాలుష్యం
- దోమలు, ఈగలకు ఆవాసంగా మారుతున్న నివాసాలు
- నిబంధనలకు తిలోదకాలిచ్చిన నిర్వాహకుడు

**సమస్యలతో సతమతం...**

రైస్‌మిల్ నుంచి వచ్చే వ్యర్థాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు శ్వాసకోస సమస్యలతో సతమతమవుతున్నారు. రైస్‌మిల్ నడిచేటప్పుడు అక్కడ ఓ అరగంట నిలబడితే చాలు శరీరంపై సన్నని దుమ్ము, ధూళి పేరుకుపోతుంది. ఇలా ఇండ్లు, చెట్లు, నీళ్లు అనే కాదు

మిగతా 2లో..

# ఈ రోడ్డుపై ప్రయాణమెలా..?



-ప్రమాదాల బారినపడుతున్న వాహనదారులు
-పట్టించుకోని అధికారులు

**ప్రజాపక్షం/కరకగూడెం:** కరకగూడెం మండలం రఘునాథపాలెం గ్రామపంచాయతీ పరిధిలో వెంకట్రాంపురం బర్లగూడెం మధ్యలో గ్రామానికి వెళ్లే రహదారులు అధ్వానంగా తయారయ్యాయి. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు దెబ్బ తిన్న రోడ్లకు మరమ్మతులు చేపట్టకపోవడంతో గోతులు ఏర్పడి వాహన చోదకుల రోడ్ల మీద ప్రయాణించాలంటే అష్టకష్టాలు పడుతున్నారు. కొన్ని ద్విచక్ర వాహనాలు కిందపడి వాహన చోదకులు ప్రమాదాల బారీన పడిన సంఘటనలున్నాయి. కరక గూడెం మండలంలోని బర్లగూడెం వెళ్లే రోడ్లు కంకర తేలిపోయి గుంతలు ఏర్పడి అధ్వానంగా తయారయ్యాయని వాహనదారులు వాపోతున్నారు. గుంతలమయంగావెంకట్రాంపురం రోడ్డు నుండి బర్లగూడెం, మధ్య గుంపు నుండి నిత్యం వందల సంఖ్యలో ద్విచక్ర వాహనాలు, కార్లు, ఆటోలు తిరుగుతూ రద్దీగా ఉంటుంది. ప్రజలు, వివిధ శాఖల మండల అధికారులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, సిబ్బంది విధులు నిర్వహించడానికి రోజూ బర్లగూడెం నుంచి గ్రామాలకు ఈ రోడ్డు మీదనే వాహనాల్లో రాకపోకలు సాగిస్తుంటారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల ధాటికి పలుచోట్ల రోడ్డు కంకర తేలి గోతుల మయంగా మారింది. దీనికి తోడు ఈ గోతుల్లో భారీ వాహనాలు నడవడం వల్ల మరింత పెద్దవై బావుల్లా

మిగతా 2లో..

## ఇందిరమ్మ ప్రభుత్వంలో
# ప్రజారంజక పాలన



- పాలేరు నియోజకవర్గంలో విద్యారంగ అభివృద్ధికి రూ.449కోట్లు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

**ప్రజాపక్షం/ తిరుమలాయపాలెం :** తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వంలో ప్రజా రంజక పాలన కొనసాగిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తూ సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నామని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. తిరుమలాయపాలెం మండలంలో సుబ్లేడు, పిండిప్రోలు గ్రామాల్లో ఆర్‌అండ్‌బి పంచాయతీరాజ్ రోడ్ల నిర్మాణానికి రూ.15 కోట్ల పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలో జరిగిన సభలో పొంగులేటి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రతిఒక వర్గానికి సమన్యాయం చేస్తూ సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నామని, రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి

మిగతా 2లో..

# ఉగ్ర గోదారి..!

(మొదటిపేజీ తరువాయి)
గోదావరి నిరకడగా మారడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. గోదావరి పరివాహక ప్రాంతంలోని రహదారులతో పాటు లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. భద్రాచలం నుండి చర్ల వెళ్లే రహదారిలోని ఎటపాక, తూరుబాక, గంగోలు, పెద్దబండిరేవు ప్రధాన రహదారిపైకి నీరు చేరడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఆర్‌టిసి సైతం రవాణా సదుపాయాలను నిలుపుదల చేశారు. కూనవరం వెళ్లే దారిలో కొల్లుగూడెం, నెల్లిపాక వద్ద గోదావరి రోడ్డుపై తిష్ట వేయడంతో అంత రాష్ట్ర రాకపోకలు నిలిచిపోయాయి. భద్రాచలం పట్టణంలోని సుబాష్ నగర్ కాలనీ ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. ఏక్షణమైనా వరద పెరిగే అవకాశం ఉండటంతో అంతా వరద శిభిరాలకు తరలి వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలని అధికారులు సూచించారు. గోదావరి తీరంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు అప్రమత్తంగా ఉన్నారు. ఎలాంటి వరద పరిస్థితినైనా ఎదుర్కునేందుకు సిద్ధంగా ఉన్నారు. గజీతగాళ్లు, ఎన్‌డిఆర్‌ఎఫ్, డిడిఆర్‌ఎఫ్ బృంధాలు, నాటుపడవలు, లాంచీలు సిద్ధంగా ఉంచారు. ప్రజలు ఎవ్వరూ గోదావరి తీరానికి వెళ్లరాదని, మత్స్యకారులు చేపలు పట్టేందుకు నదిలోనికి దిగడం మంచిదికాదని తెలిపారు. రామాలయానికి వచ్చే భక్తులు పుణ్యస్నానాలు ఆచరించే విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, లోతుల్లోకి వెళ్లి ప్రమాదాలకు గురికావద్దని అధికారులు చెప్పారు. వరద పరిస్థితులు ఎదుర్కునేందుకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉంది. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు సైతం భద్రాచలం వరద పరిస్థితి పై ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని, ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం సంభవించకుండా తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పశువులు యజమానులు సైతం వారి జీవాలను పచ్చికలకు వదలకుండా ఇళ్లవద్దే గోదావరి తగ్గేంత వరకు ఉంచుకోవాలని, వరద పరిస్థితులు తగ్గుముఖం పట్టిన తర్వాత యుద్ధ ప్రాతిపదికన పారిశుధ్య పనులు చేయాలని సూచించారు.



# ఇందిరమ్మ ప్రభుత్వంలో ప్రజారంజక పాలన

(మొదటిపేజీ తరువాయి)
విద్యారంగానికి, వైద్య రంగానికి పెద్దపీట వేస్తున్నామని అన్నారు. పాలేరు నియోజకవర్గంలో కేవలం విద్యారంగ అభివృద్ధికి రూ.449 కోట్లు ఖర్చు చేస్తున్నామని, ప్రతిఒక్క పేద విద్యార్థి ఎలాంటి ఇబ్బంది పడకుండా ఉన్నత చదువులు చదివేందుకు ప్రభుత్వం ధృడ సంకల్పంతో ఉందని ఆయన తెలిపారు. కేవలం సుబ్లేడు గ్రామంలో రూ.39కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, అంతర్గత సిసి రోడ్లు, బిటి రోడ్లు, కల్వర్టులు, సైడ్ కాలువలు, ఇంటిగ్రేట్ స్కూల్ భవనాలు ప్రారంభం కానున్నాయని, అతిత్వరలోనే పనులు మొదలు పెడుతామని ఆయన తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో ఇప్పటికే ఎన్నికల్లో ఇచ్చిన ప్రతిఒక హామీని అమలు చేసుకుంటూ వస్తున్నామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 గ్యాస్, సన్నబియ్యం, రైతు భరోసా, కొత్త రేషన్‌కార్డులు, పాత రేషన్‌కార్డుల్లో పేర్లు జతపర్చటం దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లు మహిళా సంఘాలకు పావలా వడ్డీ రుణాలు సంఘం సభ్యులను రాష్ట్ర వ్యాప్తంగా కోటి మంది సభ్యులను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంతో ప్రభుత్వం మహిళా రంగానికి పెద్దపీట వేస్తుందని ఆయన అన్నారు. జిల్లా కలెక్ట్ దురిశెట్టి అనుదీప్ మాట్లాడుతూ మండలంలో మొదలైన అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేసి ప్రజల సౌకర్యార్థం అందుబాటులోకి తీసుకురావాలని, వర్షాలు తగ్గుముఖం పట్టినందున వేగవంతంగా అభివృద్ధి పనులను నాణ్యంగా చేపట్టాలని అన్నారు. విద్యార్థులు నిర్దిష్ట లక్ష్యంతో ఏకాగ్రతతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని అన్నారు. పిండిప్రోలు హైస్కూల్‌లో పిల్లలకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని తెలిపారు. పిఎస్ ఆర్ ట్రస్టు ద్వారా విద్యార్థులకు సైకిళ్ళు అందించగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కలెక్టర్ అనుదీప్ సైకిల్ నడుతపూ పిల్లలకు అందించి వారికి ప్రత్యేకంగా శభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌అండ్‌బి ఎస్‌ఇ యాకోబ్, పిఆర్ ఎస్‌ఇ వెంకట్‌రెడ్డి, ఖమ్మం ఆర్డివో నర్సింహారావు, డిసిసిబి అధ్యక్షులు రామసహాయం, నరేష్‌రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ శివరామకృష్ణ, తహశీల్దార్ లూథర్ విల్సన్, ఎంపిడిఓ ఎస్కే సిలార్‌సాహెబ్, మాజీ ఎంపిపిలు కొప్పుల అశోక్, బోడ మంగీలాల్, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాపక్షం వరుస కథనాలతో
## గొల్లపూడి పంచాయతీ కార్యదర్శి విధుల నుంచి తొలగింపు

(మొదటిపేజీ తరువాయి)
సుమారు డ్రా చేసి పంచాయతీ అకౌంట్‌లో వేయకుండా సొంతానికి వాడుకున్న విషయాన్ని అధికారులు గోప్యంగా ఉంచారు. ఈ క్రమంలో ప్రజాపక్షం దినపత్రిక పంచాయతీ నిధులు దుర్వినియోగంపై వరుస కథనాలను ప్రచురించడం జరిగింది. ఈ కథనాలతో డీఎల్‌పివో రాంబాబుకు సమాచారం అందించారు. ఆయన తెలుసుకున్న సమాచారం మేరకు జిల్లా కలెక్టర్ నివేదిక అందించడంతో గ్రామపంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేశారు. ఎప్పుడైతే నిధులు దుర్వినియోగం జరిగాయి అని విషయం తెలుసుకున్న డీఎల్‌పివో అప్పటికప్పుడే రికార్డులను స్వాధీనం చేసుకొని పూర్తి నివేదికను డిపివో ఆఫీస్‌కు అందించడంతో నిధులు దుర్వినియోగం జరిగిన విషయాన్ని గుర్తించి చర్యలు చేపట్టారు. అదేవిధంగా ప్రత్యేక అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆర్‌డబ్ల్యూఎస్ డిఈ కృష్ణచైతన్యకు షోకాస్ నోటీసులు జారీ చేశారు.


గొల్లపూడి పంచాయతీలో
నిధులు దుర్వినియోగంపై డిపివో మౌనం ఎందుకు?
-నాలుగు నెలలు గడిచిన చర్యలు ఎందుకు తీసుకోలేదు
-నిధులు దుర్వినియోగాన్ని రహస్యంగా ఉంచాల్సిన అవసరం ఏమిటి?
-నిధులు దుర్వినియోగంపై కలెక్టర్ చర్యలు తీసుకోవాలి

# ఈ రోడ్డుపై ప్రయాణమెలా..?

(మొదటిపేజీ తరువాయి)
తయారయ్యాయి. తదితర ప్రాంతాల్లో రోడ్డుపై ప్రయాణించాలంటే వాహన చోదకులు నానా అవ స్థలు పడుతున్నారు. రోడ్డుకు మరమ్మత్తులు చేయాలని డిమాండ్ గ్రావెల్ పోయకుండా చెరువు మట్టి పోయడం వలన రోడ్డు దారుణంగా తయారవుతుంది. కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నారు. యువత ఆధ్వర్యంలో రోడ్డుపై నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఇకనైనా సంబంధిత అధికారులు పెద్ద ప్రమాదాలు చోటుచేసుకోక ముందే రోడ్ల మరమ్మతులు చేపట్టా లని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో పోలబోయిన రాజు, ప్రేమ్ కుమార్, సురేందర్, నరేష్, సతీష్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## కాల్వ సుజాతపై అసత్య ఆరోపణలు మానుకోండి

**ప్రజాపక్షం/వైరా:** ఆర్యవైశ్యుల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ ఆర్యవైశ్యుల ఎదుగుదల ధ్యేయంగా పనిచేస్తున్న ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత అసత్య ఆరోపణలు చేస్తూ ఆర్యవైశ్యులు మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడటం సరైంది కాదు, పద్ధతి మార్చుకోవాలని ఆర్యవైశ్య సంఘం, కాల్వ సుజాత అభిమాన సంఘం నాయకులు మిట్టపల్లి నాగి, గ్రంధి ప్రవీణ్ అన్నారు. వైరాలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారి ఒక ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆర్యవైశ్య డబిడ్డను చైర్మన్ చేస్తూ అభినందించాల్సింది పోయి నిధులు తేవడం లేదంటే నిందలు వేయడం కరెక్ట్ కాదన్నారు. నిధుల కోసం ఆమె ఎంతో పోరాటం చేస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆర్యవైశ్యులకు ఏ విధంగా ఎలాంటి అసౌకర్యాలు కల్పించాలని దానిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్కతో పాటు మంత్రులతో నిరంతరం చర్చిస్తూ నిధులు రాబట్టేందుకు కృషి చేస్తుందని అలాంటి కాల్వ సుజాతపై ఆర్పోణలు మానుకోవాలని సూచించారు. ఇదేవిధంగా ఆర్యవైశ్యుల ఆడబిడ్డపై నోరు జారితే ఆర్యవైశ్యులే బుద్ది చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి నాగేశ్వరరావు, మిట్టపల్లి రాఘవరావు, గ్రంధి ప్రవీణ్‌కుమార్, మిట్టపల్లి శ్రీనివాసరావు, అనుముల భాస్కర్‌రావు, తాటికొండ రాము, మైలవరపు శ్రీనివాసరావు, రాయల నాగేశ్వరరావు, కొణతం రాజారావు పాల్గొన్నారు.



## మొక్కల పంపిణీ

**ప్రజాపక్షం/పాల్వంచ :** ఫల వృక్షాలు మనకు ఆర్థిక లాభాలు తెచ్చిపెడతాయని జిల్లా పంచాయితీ అధికారి చంద్రమౌళి అన్నారు. మండల పరిధి రంగాపురం, నాగారం కాలనీలలో ఐటిసి,ఎంఎస్‌కే, ఎస్‌ఎస్‌జిఎస్ సంస్థ ఆధ్వర్యంలో గురువారం ఫలవృక్షాలు, కామన్ మొక్కలను పంపిణి, కామన్ ల్యాండ్ ప్లాంటేషన్ నిర్వహించారు. అనంతరం డిపిఓ చంద్రమౌళి మాట్లాడుతూ చెట్లు పర్యావరణాన్ని కాపాడటమే కాకుండా జీవనాధారంగా నిలుస్తాయన్నారు. ముఖ్యం గా పండ్ల చెట్ల వలన పోషకాహారంతో పాటుగా ఆర్థికంగా లాభాలు వస్తాయని తెలిపారు. కావునా చెట్లను ప్రతీ ఒక్కరు తమ బాద్యతగా నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. కామన్ ల్యాండ్ ప్లాంటేషన్ ద్వారా పంచాయితీ భూములు పచ్చదనంతో నిండిపోతాయని, ప్రజలు మొక్కలను రక్షించటంలో భాగస్వాములు కావాలని ఎంపిడిఓ కే. విజయ భాస్కర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ చెన్నకేశవులు, ఏపిఓ రంగా, టిఏ లక్ష్మి, పిఎస్ మౌనిక, జ్యోతి, సంస్థ ప్రతినిధులు పిఓ సతీష్, పిసి రంగారావు, ప్రవీన్ , రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త గ్రూపులు ఏర్పాటుపై అవగాహన

**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు లోని స్త్రీ శక్తి భవనంలో గురువారం వివోఏలకు నూతన గ్రూపుల ఏర్పాటుపై అవగాహన కార్యక్రమం ఏపిఎం అశోక రాణి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం జరిగింది. వృద్ధులు, వికలాంగులు, కిశోర బాలికలు, బయట ఉన్న వారికి గ్రూపులు, నడవని గ్రూపులు వారికి నూతన స్వయం సహాయక సంఘాలు గ్రూపులుగా ఏర్పాటు చేసేందుకు అవగాహన కార్యక్రమం జరిగింది. అదేవిధంగా చదువుకు దూరంగా ఉన్న వారు చదువుకునేందుకు దూర విద్యలో 10 ఇంటర్ డిగ్రీలో విద్యను అభ్యసించేందుకు అవకాశాలు ఉన్నట్లు వారిని ప్రోత్సహించాలని కోరారు .అదేవిధంగా బ్యాంకు లింకేజీలు లక్ష్యాన్ని సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీసీలు, విఓఏ లు పాల్గొన్నారు.



## కేబుల్ వైర్లు తొలగింపు

**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండల పరిధిలోని కల్లూరు, బత్తులపల్లి, పెద్ద కోరుకొండి విద్యుత్ శాఖ ఉపకేంద్రముల పరిధిలో ఉన్న 7 వేల విద్యుత్ స్తంభాలకు ఉన్న కేబుల్ వైర్లు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకుతొలగిస్తున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు వెంకట్, రామ్ రెడ్డి లు తెలిపారు. విద్యుత్ స్తంభాలపై ఉన్న అస్తవ్యస్తంగా ఉన్న కేబుల్ వైర్లు మెయింటినెన్స్ పై ప్రత్యేక దృష్టి సారించకపోవడం వలన ప్రమాదాలకు నెలవుగా మారుతున్నాయి. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ విద్యుత్ శాఖకు రెవెన్యూ చెల్లించకుండా ఎగనామ పెడుతూ, చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు హైదరాబాద్ ఘటనతో అప్రమత్తమయ్యారు. మంచిగా లేని కేబుల్ వైర్లు ఇంటర్నెట్ వైర్లు తొలగింపునకు శ్రీకారం చుట్టారు. పద్ధతి ప్రకారం కేబుల్ వైర్లు అమర్చుకోవాలని అధికారులు తెలిపారు. కేబుల్ నెట్వర్క్ నిర్వాహకులకు తెలిపారు. కేబుల్ నెట్వర్క్ ఇంటర్నెట్ నెట్‌వర్క్ వారికి నోటీసులు ద్వారా తెలిపారు.

## వైరా మున్సిపల్ కమిషనర్ బదిలీ
### నూతన కమీషనర్‌గా గురులింగం

**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాల్ కమీషనర్ చింతా వేణు బదిలీ అయ్యారు. సుమారు 18 నెలల కాలం పాటు వైరా మున్సిపాలిటీలో కమీషనర్ చింతా వేణు విధులు నిర్వహించారు. వైరా మున్సిపాలిటీ ఏర్పడిన తర్వాత అత్యధిక రోజులుగా విధులు నిర్వహించిన కమీషనర్‌గా చింతా వేణు ఉన్నారు. చింతా వేణు నల్గొండ జిల్లా నడికొండ మున్సిపాలిటీకి బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో నడికొండ మున్సిపాలిటీ కమీషనర్‌గా విధులు నిర్వహిస్తున్న గురులింగం వైరా మున్సిపాల్ కమీషనర్‌గా బదిలీపై వచ్చారు. నేడు గురులింగం బాధ్యతలు చేపట్టనున్నట్లు సమాచారం.



## రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి

**ప్రజాపక్షం/పెనుబల్లి:** పెనుబల్లి గ్రామంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు దుర్మరణం చెందాడు. వివరాలిలా ఉన్నాయి... పెనుబల్లి గ్రామంలో కొత్తగూడెం రోడ్డులో బీసీ కాలనికి వెళ్లే యూ టర్న్ వద్ద సైకిల్ పై రోడ్డు దాటుతున్న వృద్ధుడిని కొత్తగూడెం వైపు నుండి విఎం బంజర్ వైపు వెళుతున్న కారు ఢీ కొట్టడంతో తలకి బలమైన గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు పెనుబల్లి మండలం లింగగూడెం గ్రామానికి చెందిన మంచాల పెద్ద వెంకటేశ్వరావు గా గుర్తించారు. మృతుడు లింగగూడెం గ్రామం నుండి సైకిల్ పై ప్రయాణిస్తూ వైద్య నిమిత్తం పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి వెళుతుండగా ప్రమాద రూపంలో మృత్యువు కభళించింది. సమాచారం అందుకున్న విఎం బంజర్ ఎస్సై కే. వెంకటేష్ ప్రమాద స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతుడు వివరాలు సేకరించి మృతదేహాన్ని పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. ప్రమాదానికి కారణమైన కారుని పోలీస్ స్టేషన్ కి తరలించారు.



# ప్రతిపక్షాలపై బిజెపి కుట్ర



**-ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే కుట్రలను తిప్పికొట్టాలి**
**-సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం**

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** 30 రోజుల కస్టడీ బిల్లు పేరుతో ప్రతిపక్షాలపై బిజెపి కుట్ర పన్నుతుందని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం ఆరోపించారు. ప్రజలందరికీ దేశానికి ఉపయోగపడే చట్టాలు చేయాల్సిన పార్లమెంటు చట్టపరమైన విధానాలను తప్పించుకునే దిశగా బిల్లులు తీసుకు వస్తుందని ఆయన తెలిపారు. గురువారం ఖమ్మం నగరంలోని గోశాల సమీపంలో ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై. విక్రం అధ్యక్షతన జరిగిన దొంగల కోటయ్య సంస్మరణ సభలో తమ్మినేని వీరభద్రం ప్రసంగించారు. అవినీతి వంటి తీవ్రమైన నేరారోపణలతో 30 రోజుల పాటు కస్టడీలో ఉంటే ఎంఎల్ఎలు, మంత్రులు, ఎంపిలు, ముఖ్యమంత్రి, ప్రధాన మంత్రినైనా పదవిలో నుంచి తీసేసే బిల్లును కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో గురువారం ప్రవేశపెట్టిందన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజాస్వామ్య వ్యతిరేక ధోరణులకు ఈ బిల్లు ఓ నిదర్శనమన్నారు. ప్రతిపక్ష రాష్ట్ర ప్రభుత్వాలను కూలదోయడమే లక్ష్యంగా ఈ బిల్లును కేంద్రం తీసుకు వచ్చిందని ఆయన ఖండించారు. ప్రతిపక్షాలను అణిచివేసే చర్యల్లో భాగంగా 30 రోజుల కస్టడీ బిల్లు అని తమ్మినేని తెలిపారు. బిజెపియేతర పార్టీలో ఏ రాష్ట్రంలో అధికారంలో ఉన్న అక్కడి ప్రభుత్వాలపై కక్షపూరితంగా వ్యవహరించేందుకు ఈ బిల్లు ఓ అస్త్రం లాంటిదన్నారు. రాజ్యాంగ వ్యవస్థలన్నింటిని తన చెప్పు చేతల్లో పెట్టుకున్న బిజెపి కోర్టుల్లోనూ తమకు అనుకూలంగా తీర్పులు ఇప్పించుకుంటున్నారని తెలిపారు. బీహార్‌లో 65 లక్షల ఓట్లను తీసివేశారని దీనిలో ముస్లిం, క్రిస్టియన్, ప్రతిపక్ష పార్టీల ఓట్లే ఉన్నాయన్నారు. ఉప ముఖ్యమంత్రిగా పనిచేసిన తేజస్వి యాదవ్ ఓటే ఓటరు లిస్టులో లేకపోవడం గమనార్హమన్నారు. ఎలక్షన్ కమిషన్ సైతం బిజెపి ఏజెంట్‌గా మారిపోయిందన్నారు. దొంగల కోటయ్య ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలన్నారు. తొలుత ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కార్యదర్శి బి. వెంకట్, పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు ఎం. సాయిబాబు, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, రాష్ట్ర కమిటీ సభ్యులు బుగ్గవీటి సరళ, బండి రమేష్, కళ్యాణం వెంకటేశ్వర్లు, పలువురు నాయకులు, దొంగల కోటయ్య కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో యూరియా కష్టాలు తీర్చండి

**-కేంద్ర మంత్రి నడ్డాకు బిఆర్ఎస్ వినతి**



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** తెలంగాణ రాష్ట్రానికి సరిపడ యూరియాను తక్షణమే సరఫరా చేసి రైతులు పడుతున్న ఇబ్బందులను తక్షణమే తొలగించాలని బిఆర్ఎస్ కేంద్ర మంత్రి జెపి నడ్డాను కోరింది. గురువారం ఢిల్లీలో కేంద్ర రసాయన ఎరువుల శాఖ మంత్రి జెపి నడ్డాకు బిఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేతలు కెఆర్ సురేష్‌రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర లు కలిసి వినతి పత్రం సమర్పించారు. వానలు విస్తారంగా కురిసి వరి నాట్లు పడుతున్న ఈ కీలక సమయంలో ఎరువుల కొరత కారణంగా రైతులు పడుతున్న ఇబ్బందుల గురించి కేంద్ర మంత్రికి వివరించారు. వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్న సమయంలో రైతులు విలువైన కాలనంతా ఎరువుల కోసం క్యూలో పడి గాపులు కాయాల్సి వస్తుందన్నారు. అవసరానికి సరిపడ యూరియాను తక్షణమే తెలంగాణకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## రేపు జాబ్‌మేళా

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగం ఖమ్మం రిలయన్స్, నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్, భారత్ హ్యూండాయ్ లో ఉద్యోగాలు కల్పించుటకు ఆగస్టు 23 శనివారం జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ టేకులపల్లి) ఖమ్మం నందు శనివారం ఉదయం 10 గంటలకు జాబ్‌మేళా జరుగుతుందన్నారు. ఖమ్మం జిల్లాలో పనిచేసే విధంగా రిలయన్స్, నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్‌లో లైఫ్ ప్లానింగ్ ఆఫీసర్ పోస్టులకు ఏదైనా డిగ్రీ అర్హత గల 25 నుండి 45 వయస్సు గల మహిళలు అర్హులని తెలిపారు. ఎంపికైన వారికి రూ. 20వేల నుండి రూ. 25వేల వరకు వేతనం ఉంటుందని తెలిపారు. భారత్ హ్యూండాయ్ ఖమ్మం, సత్తుపల్లి, మధిరలో సేల్స్ కన్సల్టెంట్ ఉద్యోగాల ఖాళీలకు ఏదైనా డిగ్రీ, ఎంబిఏ అర్హత కలిగి టూ వీలర్ వాహన లైసెన్స్ అర్హత కలిగిన 24 నుండి 32 సంవత్సరాల వయస్సు గల యువకులు అర్హులని తెలిపారు. ఎంపికైన వారికి వేతనం రూ. 18వేలు ఉంటుందని తెలిపారు. మొత్తం 47 ఉద్యోగాల భర్తీకి జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. విద్యార్హత సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్‌మేళాకు అర్హత గల యువతీ, యువకులు హాజరు కావాలని జిల్లా ఉపాధి కల్పనాధికారి తెలిపారు.

## చలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ




**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** పిఆర్‌టియు ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ మహాధర్నా పోస్టర్‌ను ఆవిష్కరించారు. సెప్టెంబర్ ఒకటి పెన్షన్ విద్రోహ దినాన్ని పురస్కరించుకుని పిఆర్‌టియు ఆధ్వర్యంలో నిర్వహించే చలో హైదరాబాద్ మహాధర్నా పోస్టర్‌ను గురువారం పిఆర్‌టియు అర్బన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు గుడిపూడి శ్రీనివాసరావు, బి. రవికిరణ్ లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగ, ఉపాధ్యాయులందరికీ కాంట్రిబ్యూషన్ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు పర్చాలన్నారు. సెప్టెంబర్ ఒకటిన హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు మహాధర్నానిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ధర్నాలో సిపిఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయులకు సంబంధించిన వివిధ రకాల మెడికల్, జిపిఎఫ్, సరెండర్ లివ్ తదితర బిల్లులు గత రెండు సంవత్సరాల నుంచి పెండింగ్‌లో ఉన్నాయని వాటిని దశలవారీగా మంజూరు చేయాలని కోరారు. ఇటీవల సమ్మె చేసిన కెజిబివి, ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమ్మె కాలానికి వేతనాన్ని మంజూరు చేయాలన్నారు. గురుకులాలకు సంబంధించిన టైంటేబుల్ కూడా మార్చాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు దర్గయ్య, సత్యనారాయణ, రంగారావు, అత్యుతరావు, వెంకటకుమారి, రమణ పాల్గొన్నారు.

## ఎరువుల కొరత లేదు

**ఫెర్టిలైజర్ షాపుల్లో లింకు పెడితే లైసెన్స్ రద్దు**





**ప్రజాపక్షం/వైరాః** వైరా మండలంలోని సిరిపురం(కెజి), గరికపాడు గ్రామాల్లో యూరియా పంపిణీని వైరా మండల వ్యవసాయ అధికారి మయాన్ మంజుఖాన్ పరిశీలించారు. వ్యవసాయ అధికారి మంజుఖాన్ మాట్లాడుతూ యూరియా కొరత అనేది లేదు రైతులకు సరిపడా ఎరువులు అందిస్తామని, అదేవిధంగా రైతులు ఎరువులను అధిక మోతాదులో వినియోగించకుండా విడతలుగా వినియోగించడం రైతులకు ఉపయోగకరం అని సూచించారు. నానో యూరియా కూడా పంటలకు వినియోగించాలని నానో యూరియా వాడడం వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. రైతులు దీని వాడకంపై మొగ్గు చూపాలని సూచించారు. అదేవిధంగా మండలంలోని డీలర్లు ఎవరైనా రైతులకు యూరియా కొనుగోలుకు లింక్ సిస్టమ్(క్రేతిను కొరత)ను చేపడితే వారిపై కఠినచర్యలు తీసుకుంటామని తెలియజేశారు. క్రతిమ కొరతను సృష్టిస్తే అటువంటి డీలర్ల లైసెన్స్ సస్పెండ్ చేస్తామని తెలియజేశారు. ఈ విషయాల్లో రైతులు ఎవరు అధైర్యపడవద్దని, ఎటువంటి విషయమైన అధికారుల దృష్టికి తీసుకొని రావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు కీర్తి, సైదులు, సొసైటీ ఇంచార్జి నారపోగు నాగరాజు, అక్కిశెట్టి రామకృష్ణ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా సరఫరా కేంద్రాలు పెంచాలి



**ప్రజాపక్షం/ కొణిజర్ల :** కొణిజర్ల మండలం గోపవరం సొసైటీ పరిధిలో యూరియా సరఫరా కేంద్రాలు నాలుగు పెంచాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, సీనియర్ నాయకులు కొప్పుల కృష్ణయ్య లు డిమాండ్ చేశారు. గురువారం గోపవరం సొసైటీ వద్ద రైతులు యూరియా సరఫరా కేంద్రాలు పెంచాలని నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో గోపవరం సొసైటీ పెద్ద సొసైటీగా ఉందని కొణిజర్ల మండలం ఒకే సొసైటీగా ఉండటం వల్ల వంద మంది రైతులు సొసైటీ ఎదుట క్యూలైన్‌లో నిలబడి ఇబ్బందులు పడుతున్నారన్నారు. పెద్ద మునగాల, తీగలబంజర, తనికెళ్ల, గుబ్బగుర్తిలో యూరియా సరఫరా కేంద్రాలు వ్యవసాయ శాఖ, సొసైటీ ద్వారా అదనంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బయోమెట్రిక్ వేలిముద్రలు పడక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వ్యవసాయ డివిజన్ అధికారి కరుణ, మండల వ్యవసాయ అధికారి బాలాజీ, సొసైటీ ఛైర్మన్ చెరుకుమల్లి రవి లు మాట్లాడుతూ ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు చింతనిప్పు చలపతిరావు, సొసైటీ డైరెక్టర్ సంక్రాంతి నర్సయ్య, రైతు సంఘం మండల కార్యదర్శి ఎర్రమల మాధవరెడ్డి, అనుమోలు కృష్ణయ్య, దుగ్గిని ఉపేందర్, నర్సింహారావు, నరేష్, పెద్ద సంఖ్యలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి సిఫారసు మేరకు 120 మంది లబ్దిదారులకు మంజూరైన రూ. 43 లక్షల విలువ గల చెక్కులను గురువారం గట్టయ్య సెంటర్‌లోని ఎంపి క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంఎల్‌సి బాలసాని లక్ష్మి నారాయణ మాట్లాడుతూ ఎంపి ప్రత్యేక శ్రద్ధతో అనారోగ్యాలతో ఇబ్బందులు పడుతున్న వారికి ఆర్థిక భరోసా కల్పించేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి నిధులు మంజూరు చేయించారని తెలిపారు. ఎంపి రామసహాయం రఘురాంరెడ్డికి లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొప్పుల చంద్రశేఖర్, మాజీ ఎంపిపి గోసు మధు, భూక్యా బాలాజీ, మిక్కిలినేని నరేంద్ర, ఉమ్మినేని కృష్ణయ్య, ఇమ్మడి తిరుపతిరావు, సొసైటీ ఛైర్మన్ చెరుకుమల్లి రవి, మల్లెల నాగేశ్వరరావు, కన్నెబోయిన సీతారామయ్య, షేక్ మజీద్, గౌస్, ఉమర్, కాంపాటి వెంకన్న, వెంకట్రావు, ఏనుగు మహేష్, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు పూర్వ విద్యార్థులు ఇన్వర్టర్ వితరణ



**ప్రజాపక్షం/ కొణిజర్ల :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్ద గోపతిలో 1989 ఉండి 1993 వరకు ఆరు నుండి పదవ తరగతి చదివినటువంటి పూర్వ విద్యార్థులు పాఠశాల అవసర నిమిత్తం ఇన్వర్టర్‌ను గురువారం బహూకరించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.మార్క్ మాట్లాడుతూ పిల్లల అభివృద్ధిని కాంక్షించి పాఠశాల అభివృద్ధి కొరకు పూర్వ విద్యార్థులు సహాయ సహకరాలను అందిస్తున్నారని ఆయన తెలిపారు. భవష్యత్తులో కూడా పాఠశాల అభివృద్ధిలో వారు భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారు.ప్రస్తుతం చదువుకుంటున్న విద్యార్థులు బాగా చదివి పాఠశాలకు తమ వంతు సహయ సహకరాలు అందించాలన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులకు ఉపాధ్యాయులు, విద్యార్థులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ బాధ్యులు ప్రత్యేక అభినందనలు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి సహకరించడంతో పాటు తమతో కలిసి చదువుకున్న పి. ప్రమీల ఆరోగ్యం బాగాలేకపోతే ఆమె సర్జరీ ఖర్చులను కూడా పూర్వ విద్యార్థులు ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని వ్యాయామ ఉపాధ్యాయుడు షేక్ రంజాన్ తెలిపారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ అరకొర వసతులతో చెట్ల క్రింద పాఠాలు నేర్చుకున్నామని ఇప్పుడు ఉపాధ్యాయులు బాగా చదువు చెబుతున్నారని వసతులు బాగున్నాయని వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇస్మాయిల్, కెవిఎల్ నర్సింహారావు, కె. శ్రీనివాసరావు, రమేష్, శ్రీనివాసరావు, జి. వెంకటేశ్వరరావు, చింతల రాంబాబు, చావా రాజేశ్వరి, మాధవి, ఎస్. అంజనాదేవి, భాగ్యలక్ష్మి , శైలజ, లక్కినేని శ్రీలత, నల్లమల ధనలక్ష్మి , కిరణ్, మైబు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు వైరా మండలంలో ఎమ్మెల్యే పర్యటన



**ప్రజాపక్షం/వైరాః** వైరా మండలంలోని లింగన్నపేట, సిరిపురం, విప్పలమడక గ్రామాల్లో వైరా ఎమ్మెల్యేరాందాస్‌నాయక్ పర్యటించి పలు అభివృద్ధి పనులను ప్రారంభోత్సవం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లు అధికారులు చేశారు.

## మార్కెటింగ్ శాఖ అడిషనల్ సెక్రెటరీని కలిసిన ఎమ్మెల్యే కోరం



ప్రజాపక్షం/ఇల్లందు: కొనుగోలు కేంద్రంలో వసతుల కల్పన, నూతన నిర్మాణాలకు అనుమతి ఇవ్వాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య మార్కెటింగ్ శాఖ అడిషనల్ సెక్రటరీ జి. లక్ష్మి ని గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా వ్యవసాయ మార్కెట్ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశామని దానికి సంబంధించి వసతుల కల్పన, నిర్మాణాలకు అనుమతులు ఇవ్వాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య కోరారు. ఆయన వెంట ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, కొండాయిగూడెం సొసైటీ చైర్మన్ ధనియాల హనుమంతరావు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ బస్తాల సంచుల రీసైక్లింగ్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులు ఆపాలి

ప్రజాపక్షం/మణుగూరు: మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని శివలింగాపురం సాయిరాం ఫంక్షన్ హాల్ లో ప్లాస్టిక్ బస్తాల సంచుల రీసైక్లింగ్ ఫ్యాక్టరీ పెట్టాలని తీసుకు వచ్చి, ప్రభుత్వం అనుమతులు లేకుండా గురువారం కరెంటు, ఫ్యాక్టరీ పనులు చేస్తున్నారని సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గాల సుధాకర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీనిపై జిల్లా కలెక్టర్, తహశీల్దార్ కి పొల్యూషన్, ప్లాస్టిక్ బస్తాల సెంచరీ ఫ్యాక్టరీ వలన క్యాన్సర్, ఉదర సంబంధ వ్యాధులు, గుండె జబ్బులు వచ్చే ప్రమాదం ఉందని శివలింగాపురం గ్రామస్తులంతా సంతకాలు చేసి గతంలో వినతి పత్రం ఇచ్చామన్నారు. అధికారులు ఫ్యాక్టరీ పెట్టొద్దని చెప్పినా వారు లెక్కచేయకుండా దొంగచాటుగా సామాన్లు దింపి కరెంటు, ఇతర పనులు ప్రారంభం చేస్తున్నారన్నారు. కావున సంబంధిత రెవెన్యూ, మున్సిపల్ అధికారులు, పొల్యూషన్ అధికారులు వెంటనే ఆ సామాన్లను సీల్ చేసి, వారిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

## పొగాకు పేరిట టోకరా



ప్రజాపక్షం/మణుగూరు: గుంటూరుకు చెందిన ఓ పొగాకు వ్యాపారి చేతిలో, మణుగూరు మండలం సాంబాయిగూడెం చిక్కుడు గుంట గ్రామానికి చెందిన రైతులు నిలువునా మోసపోయారు. వివరాలలో కెళితే... గత 2024వ సంవత్సరం జూన్ నెలలో గుంటూరుకు చెందిన గాడ్ ఫ్రీ ఫిలిప్స్ ఇండియా లిమిటెడ్ సంస్థకు చెందిన పొగాకు వ్యాపారి కిరణ్ అనే వ్యక్తి, సాంబాయిగూడెం చిక్కుడు గుంట గ్రామాల రైతుల దగ్గరికి వచ్చి రైతుల తమ పొలాల్లో పొగాకు పంట పండించాలని, అందుకు ఎకరానికి 17500 నుండి 25000 చొప్పున అందజేస్తామని హామీ ఇచ్చి రైతుల చేత పొగాకు పంట సుమారు 60 ఎకరాలలో వేయించారని రైతులు, ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న మణుగూరు కు చెందిన సామాజిక కార్యకర్త అడ్వకేట్ కర్నె రవి దృష్టికి తీసుకొని వెళ్లారు. తీరా పంట చేతికి వచ్చిన తర్వాత పొగాకు కిలో 200 బదులుగా 100 నుంచి 120 రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారని, తద్వారా తాము తీవ్రంగా నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ సొంత పొలాల్లోనే కాకుండా కౌలుకు తీసుకొని మరి పొగాకు పండించామని, ప్రస్తుతం తమ పరిస్థితి అగమ్య గోచరంగా ఉందని రైతులు వాపోయారు. ఈ విషయమై సామాజిక కార్యకర్త రవి స్పందిస్తూ రైతులెవరు అధైర్యపడవద్దని, వారికి అండగా ఉంటానని, న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తానని హామీ ఇచ్చి, అనంతరం రైతులతో కలిసి మణుగూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అయినా ఉపయోగం లేకుండా పోయింది. మాకు న్యాయం జరిగేలా చూడాలని సామాజిక కార్యకర్త లాయర్ కర్నె రవిని కోరడం జరిగింది.

## కత్తి మాధురికి అభినందనలు



ప్రజాపక్షం/పాల్వంచ : పాల్వంచ పట్టణానికి చెందిన కరాటే చీఫ్ కోచ్ కత్తి స్వర్ణమాధురిని సినీ కథానాయకుడు సుమన్ ప్రత్యేకంగా అభినందించారు. ఇటీవల హైదరాబాద్ సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన ఇంటర్నేషనల్ ఇండో నేపాల్ కరాటే చాంపియన్ షిప్ 2025 పోటీలలో పాల్వంచకు చెందిన విద్యార్థులు మెరుగైన ప్రతిభ కనబరిచారు. గోల్డ్ మెడల్స్ కైవసం చేసుకొన్నారు. అలాగే కరాటే చీఫ్ కోచ్ కత్తి స్వర్ణ మాధురి కరాటే స్టేట్ మాస్టర్ అవార్డు దక్కించుకొంది. దీనితో కథానాయకుడు సుమన్ మాధురిని అభినందించి సత్కరించారు.

## పంచాయితీలకు నిధులు మంజూరు చేయాలి

ప్రజాపక్షం/గుండాల : పంచాయితీ కార్యాలయాలకు నిధులు లేక గ్రామీణ ప్రాంతాలలో పారిశుద్యం పనులు పడకేశాయని సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా పార్టీ ఆందోళన కార్యక్రమం చేపట్టి ఎంపిడిఓకు పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని గురువారం నాడు అందించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆ పార్టీనాయకులు ఈసం శంకర్, కొమరం శాంతయ్య, అజెయ్ లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి రెండు సంవత్సరాలు దగ్గర పడుతున్న నేటికి పంచాయితీ, మున్సి పాలిటి కార్యాలయాలకు నిధులు మంజూరి చేయక పోవడంతో గ్రామీణ ప్రాంతాలు, పట్టణాలు అపరిశుభ్రం మారాయన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పూనెం లక్ష్మయ్య, జగన్, పూనె బాబు , ప్రభాకర్, సురేష్, పాపయ్య, లింగయ్య తదితరులు ఉన్నారు.

# రూ.53లక్షల విలువైన గంజాయి పట్టివేత

- డిసిఎం వాహనం, కారు, ఏడు సెల్ ఫోన్‌లు ఓ పిస్టల్, 5 రివాల్వర్‌లు, 40 బుల్లెట్‌లు, 12 ఖాళీ మ్యాగజైన్‌లు స్వాధీనం
- ముగ్గురు నిందితులను రిమాండ్‌కు తరలింపు, ఒకరు పరారీ



ప్రజాపక్షం/పాల్వంచ : అక్రమంగా తరలిస్తున్న రూ. 53 లక్షల విలువైన 107 కిలోల గంజాయిని పట్టుకోవటంతో పాటుగా నిందితుల నుండి రూ. 35,500/లు నగదు, ఏడు సెల్‌ఫోన్‌లు, ఒక పిస్టల్, 5 రివాల్వర్‌లు, 40 బుల్లెట్‌లు, 12 ఖాళీ మ్యాగజైన్‌లను స్వాధీనం చేసుకొన్నామని ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ ఖమ్మం జిల్లా డిప్యూటీ కమీషనర్ జనార్థన్ రెడ్డి తెలిపారు. స్థానిక ఆబ్కారీ సర్కిల్ కార్యాలయంలో గురువారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ మండల పరిధి జగన్నాధపురం సమీపంలో ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమీషనర్ గణేష్ తన సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో భద్రాచలం నుండి అతి వేగంగా వస్తున్న ఓ డిసిఎం వాహనం అనుమానాస్పదంగా కనిపించినది. వెంటనే ఆపి తనిఖీ చేశారు. అందులో 90 కిలోల గంజాయి ఉన్నట్లు గుర్తించారు. వాహన డ్రైవర్‌ను విచారించగా డిసిఎంకు పైలెట్‌గా మరో ముగ్గురు వ్యక్తులు కారులో వెళుతున్నారని తెలిసింది. అప్రమత్తమైన అధికారులు కారును వెంబడించి పట్టుకొన్నారు. కారును సోదా చేయగా 15 కిలోల గంజాయితో పాటుగా ఆయుధాలు ఉన్నట్లు గమనించారు. ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని,కారును, డిసిఎం వాహనాన్ని ఆబ్కారీ కార్యాలయానికి తరలించారు. అనంతరం తమదైన శైలిలో నిందితులను విచారించగా 1, కేరళ ఎర్నాకులం వేలుకొండల్ నావల్ ఆర్మ్‌మెంట్ డిపో ఆలువాకు చెందిన బిలాల్ విఎస్, 2, తమిళనాడు తిరుచ్చి తోరియార్‌కు చెందిన శ్యామ్‌సుందర్, 3, తమిళనాడు తిరియార్ తిరుచ్చి కుది వీధి విశ్వాంబల్ సముద్రమ్‌కు చెందిన కాశీ నందన్ సంతోష్, 4, శ్యామ్ సుందర్ పార్టనర్ తిరుచ్చికి చెందిన జేమ్స్‌లు కలిసి ఒడిస్సాలో గంజాయి కొనుగోలు చేసి భద్రాచలం, కొత్తగూడెం, ఖమ్మం, చెన్నై మీదుగా తిరుచ్చికి తరలిస్తున్నారని, అలాగే వీరితో కలిసిన కేరళకు చెందిన గ్యాంగ్‌స్టర్ మధ్యప్రదేశ్ రాష్ట్రం ఇండోర్ నుండి మారణాయుధాలు కొనుగోలు చేసి కొచ్చిలో విక్రయించేందుకు తరలిస్తున్నట్లు తెలిసిందన్నారు. వీరి దగ్గర నుండి రూ.35,500/లు నగదుతో పాటుగా ఒక పిస్టల్, 5 రివాల్వరేలు, 40 బుల్లెట్‌లు, 12 ఖాళీ మ్యాగజైన్‌లు స్వాధీనం చేసుకొని నిందితులైన నలుగురిలో జేమ్స్ పరారీలో ఉండగా మిగతా ముగ్గురిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించనున్నట్లు పేర్కొన్నారు. ఆయుధాలను స్థానిక పోలీస్ స్టేషన్‌కు అప్పగిస్తామని, తదుపరి కేసును పోలీసు శాఖ దర్యాప్తు చేస్తుందని చెప్పారు. గంజాయి రవాణాకు పాల్పడుతున్న వ్యక్తులను చాకచక్యంగా పట్టుకొన్న ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమీషనర్ గణేష్, ఇన్స్‌పెక్టర్ ఎస్. రమేష్, సబ్ ఇన్స్‌పెక్టర్ సిహెచ్ శ్రీహరిరావు, సిబ్బంది కరీం, బాలు, సుధీర్, వెంకటేశ్వర్లు, హనుమంతరావు, విజయ్, హరీష్, వీరబాబు, ఉపేందర్‌లను కమీషనర్ హరికిరణ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ షా నవాజ్ ఖాసీం లు ప్రత్యేకంగా అభినందించారన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కమీషనర్ తిరుపతి, కొత్తగూడెం ఇంచార్జి జానయ్య, పాల్వంచ ఆబ్కారీ, ఎక్సైజ్ శాఖ సిఐ ప్రసాద్, కార్యలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాల నిర్వాహకులకు విద్యుత్ శాఖ సూచనలు

ప్రజాపక్షం/మణుగూరు: మణుగూరు మండల గణేష్ మండపాల నిర్వాహకులకు, ప్రైవేట్ ఎలక్ట్రీషియన్లకు మణుగూరు విద్యుత్ శాఖ వారు పలు భద్రత సూచనలు చేశారు. విద్యుత్ లైన్ల కింద లేదా విద్యుత్ లైన్లు లేదా ట్రాన్స్‌ఫార్మర్ల సమీపంలో గణేష్ పండాల్ నిర్మాణం చేయకూడదని, గణేష్ పండాల్ వద్ద రేటెడ్ ఎర్త్ లీకేజ్ సర్క్యూట్ బ్రేకర్, అవసరమైన ఎంసిబి లను అమర్చాలని, లైసెన్స్ ఉన్న ఎలక్ట్రీషియన్‌తో పండల వైరింగ్ చేయించాలని, వైరింగ్‌లో జాయింట్లు లేకుండా చూసుకోవాలని, కనెక్ట్ చేసిన లోడ్‌కు తగిన రేటెడ్ కేబుల్ వైర్లను, సరైన ఇన్సులేషన్ ఉన్న వైర్లను ఉపయోగించాలని, సర్వీస్ కేబుల్స్‌ను హుక్ చేయడం మానుకోవాలని, విద్యుత్ వైర్లు ఇనుప పైపులను తాకకుండా చూడాలని, అవసరమైతే, తాకే చోట సరైన ఇన్సులేషన్ అందించాలని, వైర్లను నేలపై ఉంచకూడదని, అనివార్యమైతే, తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సరైన ఎర్తింగ్‌తో 3 పిన్ ప్లగ్‌లను ఉపయోగించాలని, గణేష్ పండల్ నిర్మాణంలో ఇనుప పైపులు ఉపయోగిస్తే, వాటిని ఇన్సులేటెడ్ మెటీరియల్‌తో కప్పాలని, సర్వీస్ వైర్‌ను పోల్‌కు ఫిక్స్ చేసిన తర్వాత, సంబంధిత లైన్‌మెన్ లేదా జేఎల్‌ఎంకు తెలియజేయకుండా మార్పులు చేయకూడదని, ఇన్వర్టర్ లేదా జనరేటర్ ఉపయోగిస్తే, రిటర్న్ కరెంట్ పాస్ కాకుండా జాగ్రత్త తీసుకోవాలిలని, అన్ని ఇన్‌స్టలేషన్లకు సరైన ఎర్తింగ్ ఉందని నిర్ధారించుకోవాలని, తడి చేతులతో ఎలక్ట్రికల్ స్విచ్‌లు, స్విచ్ బోర్డులు లేదా ఏదైనా ఎలక్ట్రికల్ ఇన్‌స్టలేషన్‌ను తాకకూడదని, పిల్లల భద్రత కోసం స్విచ్ బోర్డులను తగిన ఎత్తులో ఏర్పాటు చేయాలని, ప్రతి గణేష్ పండాల్ వద్ద భద్రతా సూచనల ఫ్లెక్సీలు/పోస్టర్లు అమర్చాలని, పండాల్ కు విద్యుత్ సరఫరా చేయడానికి ముందు, వైరింగ్‌ను సంబంధిత విద్యుత్ శాఖ ఓ అండ్ ఎం సిబ్బందితో తనిఖీ చేయించాలని, ప్రతి గణేష్ పండాల్ ప్రవేశ ద్వారం వద్ద ఎన్‌పిడిసిఎల్ టోల్‌ఫ్రీ నంబర్ 1912, సంబంధిత ఏఈ ఆపరేషన్, ఏరియా లైన్‌మెన్, జేఎల్‌ఎం ఫోన్ నంబర్లను రాయాలని విద్యుత్ శాఖ మణుగూరు వారు విజ్ఞప్తి చేశారు.

## కెటిఆర్ పర్యటనను జయప్రదం చేయండి

- భద్రాచలం ఏ ఎన్నికలు వచ్చినా గులాబీ జెండా ఎగరాలి
- స్థానిక ఎన్నికల్లో గెలిపే లక్ష్యంగా పనిచేయాలి :- రేగా




ప్రజాపక్షం/భద్రాచలం : వచ్చేనెల మొదటి వారంలో జరిగే బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, కేటిఆర్ పర్యటనను జయప్రథం చేయాలని బిఆర్‌ఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, మాజీ ఎంఎల్‌ఏ రేగా కాంతారావు అన్నారు. గురువారం స్థానిక హరిత హోటల్లో జరిగిన భద్రాచలం మండల పార్టీ కన్వీనర్ ఆకోజ్ సునీర్ కుమార్ అధ్యక్షతన మండల పార్టీ విస్తృస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ భద్రాచలంలో ఏ ఎన్నిక జరిగినా గులాబీ జెండా ఎగరాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. తెలంగాణలోని ప్రతీ పల్లెలో మళ్లి కేసిఆర్ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని, ప్రజలు ఆశీర్వాదంతో తిరిగి గులాబీ జెండా రాష్ట్రంలో అధికారం చేపడుఉతందని ఆశాభావం వ్యక్తం చేశారు. కేటిఆర్ పర్యటన సందర్భంగా భద్రాచలం గులాబీ మయం అవ్వాలని, సమిష్టి నిర్ణయాలతో ఐఖ్యంగా పార్టీని ముందుకు తీసుకెళ్లి భద్రాచలం మండలంలో అన్ని వార్డుల్లో కమిటీలు వేయాలని కోరారు. ఈ సమావేశంలో బిఆర్‌ఎస్ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రామ్ ప్రసాద్, మాజీ నియోజకవర్గ ఇంచార్జ్ మానే రామకృష్ణ, సీనియర్ నాయకులు తాండ్ర వెంకట రమణారావు, నియోజకవర్గ నాయకులు, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోదెబోయిన బుచ్చయ్య, మండల పార్టీ కో కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు, మహిళా విభాగం అధ్యక్ష కార్యదర్శులు కావూరి సీతామహాలక్ష్మీ , సీనియర్ నాయకులు కోటగిరి ప్రభుదేవ్, ప్రేమ్ కుమార్, కోలా రాజుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## 23న చలో హైదరాబాద్

ప్రజాపక్షం/ఆళ్లపల్లి:ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల సాధన కోసం ఈనెల 23 ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్నికి పిలుపు నివ్వడం జరిగిందని, ఇందిరా పార్క్ వద్ద నిర్వహించి ఈ ధర్నాకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో కదిలి రావాలని టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ రాంబాబు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ అమలు గాని ప్రభుత్వ హామీలు పోరు బాటలో ఉపాధ్యాయులు, పాలకులు మారిన ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారంలో పెద్ద మార్పు ఏమి లేదన్నారు. ఉపాధ్యాయులకు విద్యారంగానికి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు కావడం లేదని, పైగా కొత్త సమస్యలు ప్రారంభమవుతున్నాయన్నారు. విద్యారంగంలోని పాఠశాలల, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం అనేక సార్లు చర్చలు జరిపి ప్రాతినిధ్యం చేసిన ఫలితం లేనందున అనివార్య పరిస్థితులలో ఉపాధ్యాయులు ఆందోళన బాట పట్టవలసిన సమయం ఆసన్నమైందన్నారు. ఈకార్యక్రమంలో టిపిటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బానోత్ భోజ్య, ఈసం ముత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులు ఆపాలి




ప్రజాపక్షం/మణుగూరు: పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులు ఆపాలని, పాలస్తీనా ప్రజలకు సంఘీభావంగా అఖిలపక్ష పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మణుగూరు తహసిల్దార్ కార్యాలయం నుండి పూల మార్కెట్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ ప్రదర్శనలో పాలస్తీనా పై ఇజ్రాయిల్ దాడులు ఆపాలని, ప్రపంచశాంతి వర్ధిల్లాలని, పాలస్తీనా ప్రజలను రక్షించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో హిట్లర్ యూదులను ఊచకోత కోసి వేలాది మందిని చంపితే యోధులు తమ రక్షణ కోసం ఉండడానికి ఏ దేశం సహకరించకపోతే తల దాచుకోవడానికి యూదులకు పాలస్తీనాలో చోటిచ్చిన పాపానికి పాలస్తీనాలో ఇజ్రాయిల్ దేశం ఏర్పాటు చేసుకోవడమే కాకుండా పాలస్తీనాలో మెజారిటీ భూభాగాన్ని ఆక్రమించుకొని, కొద్దిపాటి భూభాగానికి పాలస్తీనాను పరిమితం చేయడమే కాకుండా పూర్తిగా పాలస్తీనా దేశాన్ని లేకుండా చేయాలనే దుర్బుద్ధితో స్కూల్‌ల మీద, హాస్పిటల్‌ల మీద బాంబులు వేస్తూ చిన్నపిల్లలు, మహిళలు, వృద్ధులు అనే తేడా లేకుండా మారణ హోమం సృష్టిస్తుందన్నారు. వారికి ఆహారం, మందులు అందకుండా చేసి ఆకలి చావులకు ఇజ్రాయిల్ గురి చేస్తూ, పాలస్తీనా జాతి హననానికి పాల్పడుతుందన్నారు. ఇది దుర్మార్గమన్నారు. పాలస్తీనా పై ఇజ్రాయిల్ దాడులు ఆపాలని, ప్రపంచ శాంతి కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) నాయకులు ముద్దా బిక్షం, ఆర్. మధుసూదన్ రెడ్డి, మల్లెల రామయ్య, టిడిపి నాయకులు వట్టం నారాయణ, వై. పూర్ణచందర్ రావు, వాసిరెడ్డి చలపతిరావు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు ఏ. చంద్రం, ఎం. నాగేశ్వరావు, ఎస్ డి. నాజర్ పాషా, సిపిఎం నాయకులు నెల్లూరు నాగేశ్వరరావు, సత్తరపల్లి సాంబశివరావు, నైనారపు. నాగేశ్వరరావు, సిపిఐ నాయకులు గడ్డం వెంకటేశ్వర్లు, రాయల బిక్షం, సీతారాములు, కాంగ్రెస్ నాయకులు కూచిపూడి బాబు, గుండ్ల వెంకటేశ్వర్లు (జివి), ఎండి. రహీమ్ పాషా, బి ఆర్ ఎస్ నాయకులు యూసఫ్, జావీద్, హబీబ్, ముస్లిం మిల్లత్ కమిటీ నాయకులు ఎండి. ఇస్మాయిల్, ఎండి. సిరాజ్ పాషా, ఎండి ముస్తఫా, బీసీ సంఘం నాయకులు బుర్ర సోమేశ్వర్ గౌడ్, పెనుగొండ సాంబశివరావు, బింగి రమాదేవి, ఎమ్మార్పీఎస్ నాయకులు కొమ్ము హుస్సేన్, కొండయ్య పి. కళ్యాణ్ బాబు, మాల మహానాడు నాయకులు వి. నరేష్, మెకానిక్ వర్కర్స్ యూనియన్ నాయకులు కే. బోస్, ఎస్ కే. బాబా, పి. సింహాచలం డిగ్రీ, జూనియర్ ప్రభుత్వ,ప్రైవేటు కాలేజీల విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పాతర్లపాడు పల్లె దవఖానాలో ప్రధాన ఆరోగ్య కేంద్రం..!

- ఇబ్బందిపడుతున్న వైద్యాధికారులు
- వసతులు లేని కారణంతో ప్రజలకు వైద్య సేవలు శూన్యం






ప్రజాపక్షం/తిరుమలాయపాలెం : తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తిరుమలయపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నెలకొల్పి దశాబ్ధ కాలం అవుతుంది. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం తిరుమలాయపాలెం ఆరోగ్య కేంద్రాన్ని వైద్యవిధాన పరిషత్‌గా మార్పు చేయడం ద్వారా గతంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పాతర్లపాడు పల్లెదవఖానాలో ఏర్పాటు చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మొత్తం నలుగురు వైద్యులు, ముగ్గురు ఎంఎల్ హెచ్‌పిలు, పది మంది ఎఎన్‌ఎంలు, 30మంది ఆశా వర్కర్లతో ప్రధాన ఆరోగ్య కేంద్రం ఉండగా పాతర్లపాడు పల్లె దవఖానాలోకి మార్చారు. ఈ ప్రధాన ఆరోగ్య కేంద్రం పరిధిలో సుమారు 18 గ్రామాలకు వైద్య సిబ్బంది నిరంతరం వైద్య సేవలు అందించాల్సి ఉంటుంది. కాని ప్రధాన ఆరోగ్య కేంద్రంలో ఎలాంటి వసతులు లేక ఇరుకు గదుల్లో వైద్యులు ఇబ్బందులు పడుతున్నారు. పల్లెదవఖానా భవనమంతా భారీ వర్షాలకు తడుస్తూ గోడలను పట్టుకుంటే విద్యుత్ షాక్ వస్తుందని వైద్యులు చెబుతున్నారు. పాతర్లపాడు ఆరోగ్య కేంద్రానికి చికిత్స కోసం ఆ ప్రాంత ప్రజలు వెళ్లినప్పుడు సరైన సదుపాయాలు లేవని రోగులకు వైద్య సేవలు అందించటం లేదని అక్కడి ప్రజలు ఆరోపిస్తున్నారు. సిబ్బంది మాత్రం నామమాత్రంగా విధులకు వచ్చి కాలక్షేపం చేసి తిరిగి వెళ్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పక్కా బిల్డింగ్‌ను మంజూరు చేసి మార్చాలని ప్రజలు కోరుతున్నారు. అప్పటి వరకు అవకాశం ఉన్న ప్రభుత్వ కార్యాలయంలో కాని, ప్రభుత్వ పాఠశాలల గదుల్లో కాని ఆసుపత్రిని మార్చాలని ప్రజలు కోరుతున్నారు.

## ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన ఐటిడిఎ పిఓ, సబ్ కలెక్టర్



ప్రజాపక్షం/కల్లూరు: కల్లూరులోని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలను గురువారం ఐటిడిఏ పిఓ రాహుల్, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఆశ్రమ పాఠశాలలో చదివే విద్యార్థినిలు పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారు చదువుతో పాటు ఆరోగ్య పరిరక్షణ పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు. గురువారం కల్లూరు డివిజన్లోని గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాలను కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ తో పాటు కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని వంటశాల కూరగాయలు భద్రపరిచే గది, వస్తు సామాగ్రి భద్రపరిచే గది విద్యార్థులకు వండిన ఆహారాన్ని పరిశీలించి విద్యార్థినిలతో కలిసి భోజనం చేశారు. ప్రతిరోజు మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నది లేనిది విద్యార్థులకు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల యొక్క చరిత్ర రాష్ట్ర స్థాయిలో తెలిసిపోయిందని విద్యార్థులకు నాసిరకం ఆహారం అందించడం వలన ఆసుపత్రిపాలయ్యారని ప్రతిరోజు ఫిర్యాదులు వస్తూనే ఉన్నాయని ఇటువంటివి పునరావృతం కాకుండా జాగ్రత్తలు వహించాలని మెనూ ప్రకారం పిల్లలకు సమయానుకూలంగా వేడిగా ఉన్నప్పుడే ఆహారం అందించాలని అన్నారు. వంట చేసే సిబ్బంది తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని ఆహారం ముందుగా సంబంధిత సిబ్బంది తిన్న తర్వాతనే విద్యార్థినిలకు వడ్డించాలని అన్నారు. ప్రస్తుతం వర్షాకాలం కావున పాఠశాలలో పరిసరాలు పరిశుభ్రత వహించాలని విషపూరిత క్రిమి కీటకాలు రాకుండా చూడాలని ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసును సిబ్బందికి ఆదేశించారు. విద్యార్థినిలకు వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించారు . అదేవిధంగా మళ్ళీ ఫిర్యాదులు వస్తే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మౌలిక వసతులు కల్పనకు 10 లక్షలు మంజూరు చేశారు. అదేవిధంగా రాబోయే విద్యా సంవత్సరానికి గాను పాఠశాల భవనాలు నిర్మించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. తల్లిదండ్రుల లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు అదేవిధంగా క్రీడా సామాగ్రిని మంజూరు చేశారు. విద్యార్థుల వద్ద నుంచి రహస్యంగా ఫిర్యాదులను చిట్టీల ద్వారా స్వీకరించారు. అదేవిధంగా ప్రధానోపాధ్యాయులు సిబ్బంది వారితో ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏడిఎంహెచ్వో సైదులు, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ నాయక్, తహశీల్దార్ పులి సాంబశివుడు, వైద్యులు నవ్య కాంత్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి ముంపు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాపక్షం/ భద్రాచలం : గత కొద్ది రోజుగా ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో గోదావరి లోకి వరద నీరు ఉగ్రరూపం దాల్చిందని ముంపు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సిపిఐ జిల్లా సమితి సభ్యులు సాధన పల్లి సతీష్ తెలిపారు. గురువారం వరద తీవ్రత పెరిగి మూడద ప్రమాద హెచ్చరిక జారీ చేసిన సందర్భంగా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. అధికార్లు వరద పరిస్థితులు ఎప్పటికప్పుడు సమాచారాన్ని విడుదల చేయాలని డిమాండ్ చేసారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ పునరావాస కేంద్రాలను సిద్ధం చేయాలని కోరారు. కరకట్ట ప్రాంతంలో స్లూయిజ్ లు వద్ద ఇరిగేషన్ అధికార్లు కేంద్రీ కరించాలని, నిత్యవసర సరకులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికార్లు తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

## గ్రామ పంచాయతీలో పారిశుధ్య పనులు చేపట్టాలి




ప్రజాపక్షం/దమ్మపేట: గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించకపోవడంతో గ్రామాలలో పనులు అన్ని కుంటుపడినా అధికారులు పట్టించుకోవడం లేదని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి రాము అన్నారు. నిధులు లేక పారిశుద్ధ్య పనులు, మురికి కాలువలు శుభ్రం చేయక, ఈగలు దోమలతో నిండి ఉన్నాయని అన్నారు. ప్రత్యేక నిధులు కేటాయించ పోగా గత బకాయి బిల్లులను కూడా ఇవ్వలేదని గ్రామపంచాయతీలకు నిధులు వెంటనే కేటాయించి పారిశుద్ధ్య పనులను వెంటనే చేపట్టాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ దమ్మపేట మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎంపిడిఓ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి రాము మాట్లాడుతూ ప్రభుత్వం స్థానిక సంస్థలకు నిధులు మంజూరు చేయకపోవడంతో గ్రామాలలో ఉన్న మురికి కాలువలు శుభ్రం చేసే స్థితిలో కూడా లేవని అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకురాలు తోడం దుర్గమ్మ, ఏఐయుకేఎస్ మండల కార్యదర్శి పండూరి వీరబాబు, కాక రమేష్, టియుసిఐ పాల్వంచ ఏరియా నాయకులు కీసరి వెంకటేష్, పూజల సంజీవరావు, చాప ముత్యాలరావు, కారం నాగేష్, కాక రాజు, కొరస శ్రీను, సుమ, పి జగదీష్, ప్రసాద్, గంగాధర రాఘవులు పాల్గొన్నారు

## చింతకాని ప్రెస్‌క్లబ్ ఎన్నిక



ప్రజాపక్షం/చింతకాని: చింతకాని ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా లింగం రాంబాబు, చిట్టూరి నరేష్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.గురువారం చింతకాని మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా లింగం రాంబాబు(నవభూమి), ప్రధాన కార్యదర్శిగా చిట్టూరి నరేష్(ప్రజాపక్షం) ఉపాధ్యక్షుడిగా పెరిక నాగేశ్వరరావు(మనతెలంగాణ) ను ఎన్నుకున్నారు. అ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ తమ పై నమ్మకంతో తమను ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలుపుతూ జర్నలిస్టుల సమస్యల కోసం పోరాడతామని, ఇండ్ల స్థలాల సాధనకోసం కృషి చేస్తామన్నారు. ఈసందర్భంగా ఎన్నికైన నూతన కమిటీని మండలంలోని అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు అభినంధించారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే(ఐజేయూ)ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు గార్లపాటి రమేష్, జర్నలిస్టులు కె రామారావు, పెరిక నాగేశ్వరరావు, అలవాల వెంకట నర్సయ్య, మందా శివకృష్ణ, డి ప్రవీణ్‌కుమార్, తూము నరసింహారావు పాల్గొన్నారు.

## వినాయక ప్రతిష్టాపనకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి



ప్రజాపక్షం/కారేపల్లి: వినాయక ప్రతిష్టాపనకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని సబ్ ఇన్స్పెక్టర్ బి గోపి అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ రాబోవు గణపతి నవరాత్రుల సందర్భంగా తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలను సూచించారు. గణేష్ మండపాల వద్ద అధిక శబ్దం చేసే డీజీఏలకు అనుమతి లేదని, పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి విగ్రహాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మొదటిగా విద్యుత్ శాఖ నుండి పర్మిషన్ తీసుకోవాలని, గణేష్ కమిటీ సభ్యులు మండపాల దగ్గర ఎటువంటి గొడవలు జరగకుండా చేసుకోవాల్సిన బాధ్యత కమిటీ వారిదే అని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100కు కాల్ చేయాలని తెలిపారు.

## బోనమెత్తిన బడి పిల్లలు



ప్రజాపక్షం/ములకలపల్లి: శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని ములకలపల్లి మండల పరిధిలోని ఎంపీపీఎస్ మొగరాల గుప్ప ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు బోనమెత్తారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం స్వరూప భవాని మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా వివిధ పండుగల ప్రాచుర్యాన్ని విద్యార్థులకు విషాధికరించడం ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుందన్నారు. అంతరించిపోతున్న కళలు సాంప్రదాయ పద్ధతులను బ్రతికించుకోవాలనే ఉద్దేశంతో విద్యార్థులతో విచిత్ర వేషాధారణలు బోనాల పండుగ పరమార్థాన్ని తెలియజేశామన్నారు. ఈసందర్భంగా విద్యార్థులు విచిత్ర వేషధారణలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సుధీర్ బాబూలాల్, అంగన్వాడీ ఉపాధ్యాయురాలు రమాదేవి, దేవి, సౌందర్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ప్రభుత్వంలో ప్రభుత్వ విద్య బలోపేతం

**-వసతుల కల్పనకు రూ. 497 కోట్లు**
**-మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**





**ప్రజాపక్షం/ నేలకొండపల్లి :** ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో ప్రభుత్వ విద్యను బలోపేతం చేసి పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదివేందుకు చేయూతనందిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గురువారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మండలంలో పర్యటించారు. బోదులబండ ఉన్నత పాఠశాలలో పిఎస్ఆర్ ట్రస్టు ద్వారా సైకిళ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ప్రభుత్వ విద్యపై ప్రత్యేక దృష్టిసారించినట్లు ఆయన తెలిపారు. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపడుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో వసతుల కల్పనకు పాలేరు నియోజక వర్గ పరిధిలో రూ. 497 కోట్లు కేటాయించినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలన్నారు. విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాలను వెలికితీయడంతో పాటు ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులకు నమ్మకం కల్పించాలన్నారు. నియోజక వర్గ వ్యాప్తంగా దూర ప్రాంతాల నుంచి వచ్చే బాలికలకు 500సైకిళ్ల పంపిణీ చేస్తున్నామన్నారు. అనంతరం గువ్వల గూడెం గ్రామం నుంచి బాలసముద్రమం రోడ్డుకు శంకుస్థాపన చేశారు. నేలకొండపల్లి మండల కేంద్రంలో పశు వైద్యశాలకు మంత్రి పొంగులేటి శంకుస్థాపన చేశారు. బైరవునిపల్లి గ్రామానికి చెందిన సిపిఐ మండల నాయకుడు కుంచం భిక్షం కుమార్తె వివాహం ఇటీవల జరిగగా నూతన వధూవరులను మంత్రి ఆశీర్వదించారు. బుద్ధారం, రాయగూడెం గ్రామాల మధ్య బ్రిడ్జి నిర్మాణానికి, అప్పలనర్సింహాపురంలో సిసి రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శాఖమూరి రమేష్, నాయకులు కొడాలి గోవిందరావు, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజని, సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎం. ఉపేందర్, నారాయణ, కొమ్మినేని విజయ్‌బాబు, జెర్రిపోతుల సత్యనారాయణ, మామిడి వెంకన్న, ఈ. శ్రీనివాసరెడ్డి, మరికంటి రమేష్, బండి సైదులు, గోపి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రిని కలిసిన ఖమ్మం ఎంపి



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ను ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి గురువారం కలిశారు. తెలంగాణ కాంగ్రెస్ ఎంపిలు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, సురేష్ షెట్కర్‌తో కలిసి ఎంపి రామసహాయం రఘురాంరెడ్డి కేంద్ర మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి కృషి సించాయ్ యోజన (పిఎంకెఎస్‌వై) క్రింద అన్ని జిల్లాలకు ప్రాజెక్టులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. నీటిపారుదల సంరక్షణ చర్యలు చేపట్టాలని, స్థిరమైన గ్రామీణాభివృద్ధికి సహకారం అందించాలని కోరారు.

# సాయి మందిరంలో ఘనంగా కుంకుమ పూజలు



**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఐదో వార్డులో ఉన్న షిరిడి సాయి మందిరం సాయి నగర్ నందు శ్రావణమాసం సందర్భంగా కుంకుమ పూజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి పెద్ద ఎత్తున మహిళలు సాయి మందిరం వద్దకు చేరుకొని గౌరీదేవిని పూజించారు. ఈ పూజా కార్యక్రమానికి సాయి మందిరం ఆలయ కమిటీ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఈ పూజా కార్యక్రమం ఎంతో కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు మహిళలు పాల్గొన్నారు.

# పత్తి రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి




**ప్రజాపక్షం/ బోనకల్ :** ప్రస్తుతం నెలకొన్న వాతావరణ పరిస్థితుల్లో నేపథ్యంలో పత్తి రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్.విజయచంద్ర సూచించారు. గురువారం బోనకల్‌లోని రైతు వేదికలో ఎల్‌డిసి, కెవైఆర్‌డి సంయుక్త ఆధ్వర్యంలో పత్తి రైతులకు గులాబీ పురుగుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎడిఎ విజయచంద్ర మాట్లాడుతూ ఈ సమయంలో గులాబీ రంగు పురుగు వచ్చే అవకాశం ఉందని, రైతులు విత్తిన 45రో జుల నుండి గులాబీ రంగు పురుగుకినిని గమనించాలని, అనంతరం లింగాకర్షణ బుట్టలు అమర్చి వరుసగా మూడురోజులు బుట్టలతో ఎనిమిది తల్లి రెక్క పురుగులు పడటం గమనించిన వెంటనే సస్యరక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. గడ్డిపూలు ఎప్పటికప్పుడు తొలగించాలని, ఉదయం 10గంటల లోపు మందులు పిచికారీ చేయాలని తెలిపారు. కెవికె ప్రోగ్రాం కోఆర్డినేటర్ సుచరిత మాట్లాడుతూ పత్తి పంట జనవరి తర్వాత ఎట్టి పరిస్థితుల్లోను చేనులో ఉంచకూడదని సూచించారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి పసునూరి వినయ్‌కుమార్, శాస్త్రవేత్తలు డాక్టర్ పావని, డాక్టర్ ఫణిశ్రీ, సరస్వతీ, వ్యవసాయ విస్తరణాధికారులు బంధం రజిత, పండుగ అనూష, మరీదు త్రివేణి, షేక్.హుస్సేన్, గోగుల హరికృష్ణ, నాగినేని నాగసాయి, రైతులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాలకు అనుమతి తప్పనిసరి



**ప్రజాపక్షం/మధిర :** మధిర, బోనకల్, ఎర్రుపాలెం మండలాల్లోని గ్రామాల్లో గణేష్ మండపాలు ఏర్పాటు చేసే ప్రతిఒక్కరూ ముందుగానే పోలీస్‌శాఖ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని మధిర రూరల్ సిఐ డి.మధు స్పష్టం చేశారు. మండపం ఏర్పాటు చేసే స్థలదాత అంగీకార పత్రం, విద్యుత్‌శాఖ అనుమతి పత్రాలు తప్పనిసరిగా పోలీస్‌శాఖకు సమర్పించాలన్నారు. వినాయక మండపాల వద్ద డిజె సౌండ్‌కు అనుమతి లేదని స్పష్టం చేశారు. ప్రజలంతా నియమ నిబంధనలను గౌరవిస్తూ పోలీస్‌శాఖను సంప్రదించి మాత్రమే మండపాలు ఏర్పాటు చేయాలని సూచించారు. చట్టాన్ని అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని సిఐ హెచ్చరించారు.

# అంగిట్లో గోదా'వర్రీ'..!

**-భయందోళనలో ముంపు ప్రాంత వాసులు**
**-పెరుగుతూ సాయంత్రానికి నిలకడ**



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** అమ్మో ఆగస్టు అనే విధంగా గోదావరి వరద ఉంది. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఎగువ ప్రాంతాల్లో భారీగా వరద నీరు గోదావరిలోకి వచ్చి చేరడంతో బుధవారం నుండి మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయి దాటి రెండో ప్రమాద హెచ్చరిక దాటి పెరుగుతూ గురువారం సాయంత్రానికి 51.90అడుగులకు చేరి నిలకడగా ఉంది. మండలంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు భయాందోళనకు గురయ్యారు. అధికారులు, స్థానిక పలు పార్టీల నాయకులు అప్రమత్తతతో వ్యవహరించి మండల కేంద్రంలోని లోతట్టు ప్రాంతాలలోని ఒక కుటుంబాన్ని పునరావాస కేంద్రానికి తరలించారు. తహసీల్దార్ కేఆర్‌కే ప్రసాద్, ఎంపీడీవో జమలారెడ్డి, ఎస్ఐ మేడ ప్రసాద్, ఎంపీవో బాలయ్యలు, స్థానిక నాయకులు మండల వ్యాప్తంగా ఉన్న లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. కాగా బూర్గంపాడు గ్రామ పంచాయితీ పరిధిలోని ఒక కుటుంబాన్ని మాత్రమే పునరావాస కేంద్రానికి తరలించారు. వీరిని తరలించేందుకు స్థానిక గ్రామ పంచాయితీ ఈవో బర్ల ప్రభాకర్‌తో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు సహకరించారు. కాగా గత అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని, మండలంలోని బూర్గంపాడు, నాగినేనిప్రోలు రెడ్డిపాలెం, సారపాక, ఇరవెండి, మోతె గ్రామాలలోని లోతట్టు ప్రాంత వాసులు పెరుగుతున్న గోదావరి వరదతో ఇల్లులు ఖాళీ చేసి సామాగ్రితో పునరావాసలకు తరలివెళ్లేందుకు సిద్ధంగా ఉండటంతో సాయంత్రం నిలకడగా ఉందని తెలియడంతో స్వల్పంగా తగ్గుతూ రావడంతో అధికారులు, లోతట్టు ప్రాంతాల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

**రహదారులపై చేరిన వరద నీరు...**

మండలంలోని బూర్గంపాడు, సారపాక, రెడ్డిపాలెం గ్రామా మధ్య ఉన్న రహదారిపై గురువారం ఉదయం వరద చేరుకోవడంతో పాల్వంచ డిఎస్‌పి సతీష్, సిఐ నాగరాజు, ఎస్ఐ మేడ ప్రసాద్ పోలీస్ సిబ్బందితో ఆయా ప్రాంతాలలో బారీ కేట్లు ఏర్పాటు చేసి రాకపోకలను నిలిపివేశారు. దీంతో బూర్గంపాడు నుండి భద్రాచలం వెళ్లే ప్రజలు, ప్రయాణికులు, మోరంపల్లిబంజర్ మీదుగా లక్ష్మీపురం, మణుగూరు క్రాస్ రోడ్డు, సారపాక నుండి భద్రాచలంకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. సారపాక అశ్వాపురం వెళ్లే రహదారి ఇరవెండి నుండి వెళ్లే రహదారి మధ్యలో వరద నీరు చేరడంతో వాహనాల రాకపోకలు నిలిపివేశారు. బూర్గంపాడు నుండి నాగినేనిప్రోలురెడ్డిపాలెం మధ్య పులితేరు దగ్గర మధ్యాహ్నం తరువాత రహదారిపైకి వరద నీరు చేరడంతో వాహనాల రాకపోకలు నిలిపివేశారు.

**నీట మునిగిన పంట పొలాలు...**

గోదావరి ముంపుకు జూలై మాసం భావించిన రైతులు, జూలై వెళ్ళిపోయిన తర్వాత ఆగస్టు నుండి నిదానంగా వరద రాదు అనుకున్న రైతులు పంటలు వేశారు. ఆగస్టులో కూడా గోదావరి ఎగువ రాష్ట్రాల్లో కురిసిన భారీ వర్షాలకు గోదావరి ఉరుకులు పెడుతూ రైతుల పంట పొలాలు నీట మునిగాయి.

# ఇందిరమ్మ ఇంటికి శంకుస్థాపన



**ప్రజాపక్షం/ మధిర రూరల్ :** మధిర మండలం దేశినేనిపాలెం గ్రామంలో లబ్ధిదారుని ఆవుల ఝాన్సీ కిరణ్‌కుమార్‌కు డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క కృషితో ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ ఇంటి నిర్మాణ పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో భట్టివిక్రమార్క మధిర నియోజకవర్గంలో చేపట్టిన పీపుల్స్ మార్చ్‌లో స్థానిక ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యల పరిష్కారం, ఇచ్చిన హామీల మేరకు అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు మంజూరు చేయటం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేయించిన డిప్యూటీ సిఎం భట్టికి ఆయనతో పాటు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, మండల బిసిసెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చిరామయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు, మండల నాయకులు బిట్రా ఉందద్దయ్య, ఆవుల శ్రీనివాసరావు, ఆవుల రవి, సంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుల్లో రాణించాలి



**ప్రజాపక్షం/మధిర:** విద్యార్థులంతా మొబైల్ ఫోన్‌కు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో చదువుల్లో రాణించాలని మండల విద్యాశాఖ అధికారి వై.ప్రభాకర్ పేర్కొన్నారు. గురువారం మడుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. పాఠశాలలోని మౌలిక వసతులను, విద్యార్థుల హాజరు శాతాన్ని, పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్ పంపిణీపై అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్నభోజన పథకం అమలు తీరును ప్రత్యేకంగా పరిశీలించారు. స్వయంగా ఆహారాన్ని భుజించి సంతృప్తిని వ్యక్తం చేశారు. పదవ తరగతి విద్యార్థులు చక్కగా చదివి పరీక్షల్లో మంచిమార్కులు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని, మెరుగైన ఫలితాల సాధన కోసం ఉపాధ్యాయులంతా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో భట్రాజులకు ప్రాధాన్యం కల్పించాలి

**ప్రజాపక్షం/ తల్లాడ :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి కులానికి చెందిన భట్రాజులకు ప్రాధాన్యం కల్పించాలని ఆ సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు డి.రామకోటరామరాజు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం తల్లాడలో జరిగిన ఆ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ 50 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీకి భట్రాజులు అండగా ఉండి ఎన్నికల్లో అభ్యర్థులను గెలిపించారని గుర్తుచేశారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బిసిలకు 42శాతం రిజర్వేషన్ కల్పించడానికి స్వాగతిసున్నామని, బిసిల్లో కొన్ని వర్గాలకు మాత్రమే న్యాయం జరుగుతుందని, అలా కాకుండా అన్ని కులాలకు ప్రాధాన్యం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. భట్రాజులు విద్య, వైద్య అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు.42శాతం రిజర్వేషన్ కల్పించడం పట్ల రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయికు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భట్రాజు సంఘం పెద్దలు మండపాటి వెంకటరాజు, ధూపాటి భద్రరాజు, బహటం కృష్ణంరాజు, ధూపాటి శ్రీనివాసరాజు, సరికొండ నాగరాజు, సీతరామరాజు, కోటి సూర్యరాజు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల కోసం ప్రత్యేక ఆధార్ డ్రైవ్

**ప్రజాపక్షం/పెనుబల్లి:** పిల్లల కొత్త ఆధార్ తో పాటు అప్డేట్ కోసం ప్రత్యేక డ్రైవ్ ను ఏర్పాటు చేశారు. పెనుబల్లి మండల కేంద్రంలో మండల విద్య శాఖ కార్యాలయం వద్ద జిల్లా కలెక్టర్ ఆదేశాలతో పిల్లల కోసం ప్రత్యేకంగా ఆధార్ నమోదు ఆధార్ అప్డేట్ సెంటర్ ను గురువారం ప్రారంభించారు. మండలం లోని అన్ని గ్రామాల ప్రజలు తమ పిల్లల ఆధార్ నమోదు చేసుకోవాలని ఈ సేవను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ సత్యనారాయణ కోరారు.

# ప్రజాపక్షం కథనాలపై కలెక్టర్ ఆరా..!


రైస్‌మిల్ నిర్వాహకుడి బెదిరింపులు..!

## - నిర్వాసితుల నుంచి సమాచారం సేకరించిన నిఘావర్గాలు



అనుమతులున్నట్టా..? లేనట్టా...?


వాణిజ్యానికి నివాస పన్ను

**ప్రజాపక్షం/ఖమ్మం:** అక్షరమే ఆయుధంగా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్‌లో గల ఓ రైస్‌మిల్‌తో నిర్వాసితులు పడుతున్న ఇబ్బందులపై వరుస కథనాలు ప్రచురిస్తున్న సంగతి పాఠకులకు విధితమే. అంతేకాకుండా రైస్ మిల్ నిర్వాహకుడు ఏర్పాటు నుంచి వాణిజ్య పన్నుకు ఎగనామం పెట్టిన తీరు వెలుగులోకి తీసుకువచ్చింది. ఈ కథనాలు సామాజిక మాధ్యమాలతో పాటు జిల్లా వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. వీటిపై జిల్లా కలెక్టర్ ఆరా తీసినట్లు సమాచారం.. అలాగే రైస్‌మిల్‌తో నిర్వాసితులకు ఎదురవుతున్న దయనీయపరిస్థితిని నిఘా వర్గాలు సేకరించినట్లు తెలిసింది. అక్షరసత్యాలుగా ప్రజాపక్షం ప్రచురించిన కథనాలపై స్థానిక నిర్వాసితులు కృతజ్ఞతలు తెలిపారు. రైస్‌మిల్ కాలుష్య కొరల నుంచి సమస్య పూర్తిగా పరిష్కారం అయ్యేవరకు అక్షర అండను అందించాలని కోరారు.

# ఆత్మగౌరవ సభను విజయవంతం చేయండి

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :**



హైదరాబాద్‌లో నిర్వహించే సిపిఎస్ ఉద్యోగుల ఆత్మగౌరవ సభలో ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యోగుల జేఏసి ఛైర్మన్ వి. లచ్చిరెడ్డి పిలుపునిచ్చారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి 1980 రివైజ్డ్ పెన్షన్ రూల్ ప్రకారం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ తెలంగాణ సిపిఎస్ ఉద్యోగుల సంఘం (టిజిసిపిఎస్ఈయు) ఆధ్వర్యంలో సెప్టెంబర్ ఒకటిన హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సిపిఎస్ ఉద్యోగుల ఆత్మగౌరవ సభ విజయవంతం చేయాలని కోరుతూ 33 జిల్లాల్లో సిపిఎస్ ఉద్యోగులతో ముఖాముఖి కార్యక్రమంలో భాగంగా గురువారం ఖమ్మంజిల్లాలో వి. లచ్చిరెడ్డి పర్యటించారు. ఆత్మగౌరవ సభకు అధిక సంఖ్యలో ఉద్యోగ, ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఖమ్మంజిల్లా కలెక్టరేట్‌లో సిపిఎస్ ఉద్యోగులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొని గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టిజిసిపిఎస్ఈయు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు లింగమెళ్ల దర్శన్‌గౌడ్, నాగవెల్లి ఉపేందర్ మాట్లాడుతూ సిపిఎస్ ఉద్యోగుల ఆత్మగౌరవ సభకు సంపూర్ణ మద్దతు తెలపడంతో పాటు సభ విజయవంతం చేయాలని కోరుతూ అన్ని జిల్లాల్లో సిపిఎస్ ఉద్యోగులతో చేపట్టిన ముఖాముఖి కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్న టిఈ జేఏసి ఛైర్మన్ వి. లచ్చిరెడ్డి, డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ, టిజిఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షులు బానాల రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి బిక్షం, విఆర్‌వోల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేందర్ రావు, భాగస్వామ్య సంఘాల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విఆర్‌వోల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేందర్‌రావు, టిజిటిఏ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు రవికుమార్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శిరందాస్ రాందాస్, టిజిసిపిఎస్ఈయు నల్గొండ జిల్లా అధ్యక్షులు కొరివి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఐటిడిఏ పిఓ



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** పట్టణంలోని గిరిజన సంక్షేమ బాలురు, బాలికల పిఎం హెచ్ వసతి గృహాలను ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ గురువారం ఆకస్మికంగా తనిఖీచేశారు. వసతిగృహాలలోని డార్మెటరీ, వంట గదులు, సామాన్లు భద్రపరిచే స్టోర్ రూమ్ తదితరాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. నూతనంగా ప్రవేశపెట్టిన మెనూ ప్రకారం పిల్లలకు సమయానుకూలంగా ఆహారం అందిస్తున్నారా, లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు భవిష్యత్తులో వారు ఏ రంగంలో స్థిరపడతారో దానికి సంబంధించిన పుస్తకాలు అందుబాటులో ఉంచి, ప్రతిరోజు సాధన చేసేలా సంబంధిత వార్డెన్లు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలన్నారు. వర్షాకాలం నడుస్తున్నందున ప్రతిరోజు మెనూ ప్రకారం తప్పనిసరిగా వేడిగా వండిన ఆహారాన్ని విద్యార్థిని విద్యార్థులకు అందించాలని, ఇటీవల భద్రాచలం గురుకులం, కల్లూరు ఆశ్రమ పాఠశాలలో ఆహారం సరిగా లేనందున పిల్లలు అస్వస్థకు గురైన విషయాన్ని సంబంధిత వార్డెన్ లు దృష్టిలో పెట్టుకొని, జిసిసి ద్వారా సరఫరా చేసే నిత్యవసర సరుకులను పూర్తిస్థాయిలో చెక్ చేసుకున్న తర్వాతనే తీసుకోవాలని, డేట్ అయిపోయిన ఆహార సామాగ్రి ఏమైనా ఉంటే వెంటనే తీసివేయాలన్నారు. స్టోర్ రూమ్ లో నాసిరకం సరుకులు కొన్ని ఉండడంతో స్టోర్ లో ఉన్న సరుకుల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని వార్డెన్ కు సూచించారు. కూరగాయలు వారానికి సరిపడా కాకుండా రెండు మూడు రోజులకు ఒకసారి తాజా కూరగాయలను మాత్ర మే తీసుకొని రావాలని, ప్రతిరోజు అందించే పండ్లు వివిధ రకాలు ఉన్నవి తీసుకొని విద్యార్థులకు అందించాలని, వంట చేసే సిబ్బంది శుభ్రతను పాటించాలని, ప్రతిరోజు వంటగది, పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. విద్యార్థులు ప్రతిరోజు చదివే సబ్జెక్టులతో పాటు పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు చదివి పరీక్షలు బాగా రాసేలా చూడాలన్నారు. పరిసరాలలో వర్షపు నీరు నిలువ ఉండకుండా చూడాలని, వసతి గృహాలకు ఏమైనా మరమ్మత్తులు ఉంటే చేయించుకోవాలన్నారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు కొన్ని సూచనలు ఇస్తూ పోటీ ప్రపంచంలో సమస్యలను అధిగమించి జీవితంలో స్థిరపడడానికి ఏదో ఒక రంగాన్ని ఎంచుకొని దానికి తగినట్లు చదువులో ముందుండాలన్నారు డాక్టర్లు, ఇంజనీర్లు,కలెక్టర్లు కావాలన్నా ఇతర రంగాల్లో ఉద్యోగాలు సంపాదించి ముందుకు పోవాలంటే తప్పనిసరిగా పొటి పరీక్షలకు సంబంధించిన కాంపిటేటివ్ పరీక్షలకు పూర్తిస్థాయిలో విజ్ఞానం పెంపొందించుకోవడానికి దానికి సంబంధించిన పుస్తకాలు ప్రతి రోజూ ఒక గంట పాటు సాధన చేయాలన్నారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు వండిన ఆహార పదార్థాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో వార్డెన్ లు రాములు, మాధవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యువత నైపుణ్యాభివృద్ధికి మెలురాయిగా నిలుస్తున్న ఏటీసీ



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** యువత నైపుణ్యాభివృద్ధికి మైలురాయిగా ఏటీసీ నిలుస్తుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం మండల పరిధిలోని కృష్ణసాగర్ ఐటిఐ వద్ద ఏర్పాటు చేసిన అడ్వాన్స్ డ్ ట్రైనింగ్ సెంటర్‌ను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఐటిఐ కళాశాలలోని ఆధునిక పరికరాలు, శిక్షణా ల్యాబొరేటరీలు, వర్క్‌షాప్ విభాగాలు, తరగతి గదులను పరిశీలించారు. తరగతి గదిలో ఉన్న విద్యార్థులతో ముచ్చటిస్తూ వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. విద్యార్థులు పొందుతున్న శిక్షణ, సదుపాయాలపై స్పందనలు అడిగి తెలుసుకుని, మరింత కృషి చేసి మంచి అవకాశాలు సాధించాలని సూచించారు.ఈకార్యక్రమంలో మాన్యుఫాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మాన్యుఫాక్టరింగ్, ఆర్టిసన్ యూజింగ్ అడ్వాన్స్ డ్ టూల్, బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైయర్, అడ్వాన్స్‌డ్ సిఎన్‌సి మెషినింగ్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ వంటి ఆధునిక కోర్సులు అందుబాటులో ఉన్నాయని అధికారులు వివరించారు. ఒక్కో కోర్సుకు 20 నుండి 40 సీట్ల వరకు, ఒకటి నుండి రెండు సంవత్సరాల వరకు వ్యవధి కల్పించబడిందని తెలిపారు. కనీస అర్హత పదవ తరగతి ఉత్తీర్ణత అయివుండాలని తెలిపారు. ఆయన వెంట ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది, విద్యార్థులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను సద్వినియోగించుకోవాలి : పాయం



**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** మండల పరిధిలోని పలు గ్రామాల్లో అభివృద్ధి, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పినపాక ఎంఎల్‌ఏ పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ముందుగా మండలంలోని పాతూరు, రాఘవాపురం, చంద్రాపురం, కర్నె గూడెం, సీతానగరం, రామంజగూడెం, ఇప్పనపల్లి గ్రామాలలో 65లక్షల రూపాయల అంచనా వ్యయంతో సీసీ రోడ్లను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రేషన్ కార్డ్ ఉన్నవారికి సన్న బియ్యం పథకం, 200 యూనిట్ల ఫ్రీ కరెంటు, మహిళలకు ఉచిత ప్రయాణం, రైతు భీమా, రైతు భరోసా, రెండు లక్షల రుణమాఫీ, వ్యవసాయ కూలీల ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, అర్హులైన పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు, మహిళలకు వడ్డీ లేని రుణాలు లాంటి మహోత్తరమైన పథకాలను అమలు పరుస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. మర్కోడ్ నుండి కర్నగూడెం బ్రిడ్జి పనులు శరవేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామస్తులు పలు సమస్యలపై దరఖాస్తు రూపంలో విన్నవించుకోగా అధికారులను సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం మండలంలోని పాతూరు, పెద్దూరు మధ్యగల హైలెవెల్ బ్రిడ్జి 80లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన బ్రిడ్జిను ఆయన ప్రారంభించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్ నూతన భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమానికి ఆయన పాల్గొని భూమి పూజ చేశారు. అనంతరం కొమరం గాదిరాజు నిర్మించుకుంటున్నటువంటి ఇందిరమ్మి ఇంటిని పరిశీలించి శుభాకాంక్షలను తెలిపారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్, ఎంపీడీవో శ్రీనివాస్, పీఆర్ డీఈ రావనాథం, పీఆర్ ఏఈ వినీత్, ఎంఈవో శాంతా రావు, ఆళ్లపల్లి డాక్టర్ సంఘమిత్ర, మాజీ ఎంపీపీ పెండకట్ల పాపారావు, మండల అధ్యక్షులు పాయం రామ నరసయ్య, మండల నాయకులు వాసం శ్రీకాంత్, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జాతీయ జెండాకు అవమానం



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** సత్తుపల్లి మున్సిపాలిటీ లోని ఫారెస్ట్ డివిజనల్ కార్యాలయంలో జాతీయ జెండాకు అవమానం జరిగింది. ఆగస్టు 15న డివిజన్ కార్యాలయంలో ఆగస్టు పంద్రా వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా చుట్టూ అశోక చక్రం గుర్తుతో కూడిన మూడు రంగుల తోరణాలు ఏర్పాటు చేశారు.. అయితే ఈనెల 21 వరకు తోరణాలు తొలగించకపోవడంతో అవి ఎండకు ఎండి, వానకు తడిసి కార్యాలయం ఎదుట ముక్కలు, చెక్కలుగా పడి కనిపిస్తున్నాయి.. ఈ నేపథ్యంలో ఈ సంఘటన చూసిన ప్రజాస్వామ్యవాదులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చుట్టూ జాతీయ పతాకాలు చిందరవందరగా పడి ఉన్నా అధికారులు, సిబ్బంది ఏమాత్రం స్పందించకపోవడంతో కార్యాలయంకు వచ్చిన సామాజికవేత్తలు ఈ సంఘటనపై పెదవిరుస్తున్నారు. వేడుక జరిగి సుమారు ఆరు రోజులు కావస్తున్నప్పటికీ జాతీయ పతాక తోరణాలు తీయకపోవడంతో ముడు రంగుల పతాకం మూడు ముక్కలైందని ప్రజా సంఘాలు వాపోతున్నాయి. కాషాయం (పైభాగంలో), తెలుపు (మధ్యలో), ఆకుపచ్చ (దిగువన), మధ్యలో ఉన్న అశోక చక్రం నాలుగు దిక్కులుగా ముక్కలై కనిపిస్తున్నాయి. జాతీయ పతాక తోరణాలు చినిగి కిందపడి ఉండటంపై ఎఫ్.డి.ఓ, ఎఫ్ఆర్ఓతో సహా కార్యాలయ సిబ్బందిని వివరణ అడిగితే సరైన సమాధానం చెప్పకపోవడం విశేషం.

# ఇసుక లారీలకు బ్రేక్ వేసిన ఇన్‌స్పెక్టర్



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** అనుమతులు లేకుండా ఆంధ్రా నుంచి తెలంగాణకు అక్రమ మార్గంలో ఇసుకను తరలిస్తున్న నాలుగు ఇసుక లారీలను తెలంగాణ సరిహద్దులోకి రాగానే వెహికల్ ఇన్స్పెక్టర్ జేఎన్. శ్రీనివాస్ యాదవ్ గురువారం ఉదయం పట్టుకుని కేసులు నమోదు చేశారు. అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తీసుకురావడమే కాకుండా అదనపు టన్నేజీతో వస్తున్న వాహనాలను మైనింగ్ డిపార్ట్మెంట్ కు స్వాధీన పరిచినట్లు ఆయన తెలిపారు. అధిక టన్నేజీ, సరైన అనుమతులు లేని వాహనాలకు బ్రేక్ తప్పదని హెచ్చరించారు. మైనింగ్ కి అప్పగించిన ఒక్కో వాహనానికి సుమారు రూ.లక్ష నుండి రూ.1.50 లక్షల వరకు పెనాల్టీ చెల్లించే ప్రమాదం ఉన్నట్లుగా తెలుస్తుంది.

# మనోజ్ కుమార్ మృతికి సిపిఐ సంతాపం

**ప్రజాపక్షం/ కొణిజర్ల :** కొణిజర్ల మండలం చిన్నగోపతి గ్రామానికి చెందిన పగడాల మనోజ్ కుమార్ అకాల మరణం పట్ల సిపిఐ సంతాపం తెలిపింది. గురువారం చిన్నగోపతిలోని వారి స్వగృహంలో మనోజ్‌కుమార్ భౌతికాయాన్ని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దొండపాటి రమేష్, నాయకులు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, దేరంగుల లక్ష్మయ్యలు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. మనోజ్‌కుమార్ మృతిపట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

# విధుల పట్ల అంకితభావంతో పనిచేయాలి : డిఎస్పి



**ప్రజాపక్షం/ గుండాల :** విధుల పట్ల అంకితభావంతో పనిచేయాలని ఇల్లందు డిఎస్పి చంద్రభాను అన్నారు. గురువారం అకస్మికంగా పోలీస్ స్టేషన్ సందర్శించి,క్రైం రికార్డులను పరిశీలించి కేసుల వివరాలను ఎస్‌హెచ్‌ఓ సైదా రఫూఫ్‌ను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదు దారులతో గౌరవంగా వ్యవహరించి, వారి సమస్యను పరిష్కరించాలని సూచించారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, ప్రభుత్వం అందించే ఉద్యోగా,ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో సిఐ ఎల్ రవిందర్, ఎస్సై సైదా రఫూఫ్ ఉన్నారు.

# సిపిఐ రాష్ట్ర 4వ మహాసభల దృశ్యమాలిక








































